సంవత్సరం 11 సంచిక 83

Reg H No 45 Estd. 1925

గోల్కొండ పత్రిక

100712

11-3-1958 హైదరాబాదు మంగళవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

...న్ని మాన్పించ విద్యార్థుల దీక్ష

హైదరాబాద్, మార్చి 10

...వ ...ట్టించడానికి తమతల్లిదండ్రులు ఇతర పెద్దలు ...కునిరసనగా షాపూరులోని సుకానా గ్రామానికి ...ల విద్యార్థులు 60 మంది రెండురోజులపాటు నిరా...వహించి వారి పెద్దలు హామీ యిచ్చిన తరువాతనే ...ంకున్నారు

...చాల హానికరంగాడున్న మద్యపానాన్ని నిర్మూలించమని ...తకు ముందుపెద్దలకు విన్నవించారు కాని వారు మంగు ...తేదు

4,600 సంవత్సరాలనాటి దేవదారు వృక్షం

వాషింగ్టన్, మార్చి 10

కాలిఫోర్నియా శ్వేతపర్వతాలలో 4 600 సంవత్సరాలనాటి దేవదారు వృక్షం ఇంకా దృఢంగానే కనబడుతున్నదని నేషనల్ జియోగ్రాఫిక్ మాగజైన్ తెలుపుతున్నది ఈ పురాతన వృక్షం ఉన్న తోపులో 4 000 సంవత్సరాలకు పైబడిన వయస్సుగల వృక్షాలు ఇంకా 17 ఉన్నవి ఆ వృక్షాల మానుల పొరలను బట్టి వాటి వయస్సు నిర్ణయించబడిందని ఆ పత్రిక వ్రాసింది

బాండ్లు, సెక్యూరిటీల రూపంలో నష్టపరిహారం చెల్లింపు

అసెంబ్లీలో రివెన్యూ మంత్రి ప్రకటన

రౌలుదార్లు ఇచ్చే మత్తారేటు బాగా తగ్గించాలని ప్రభుత్వ నిర్ణయం: వచ్చే సెషన్‌లో భూసంస్కరణలు ప్రవేశపెడ్తారట

హైదరాబాద్ మార్చి

జాగీర్దార్లకు, జమీందార్లకు నగదురూపంగా కాక బాండ్లు సెక్యూరిటీల రూపంలో నష్టపరిహారాల్ని చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం తలపోసిందని నేడు రాష్ట్రశాసనసభలో రివెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు ప్రకటించారు వచ్చే అసెంబ్లీ సెషన్‌లో తాను భూసంస్కరణలను ప్రవేశపెట్టగలనని కూడా ఆయన తెలిపారు

భూమ్యాదాయం జిల్లా పరిపాలన జమీందార్లకు నష్టపరిహారం మున్నగు వడ్డులకు చెందిన 82 కోట్ల డిమాండ్లను నేడు శాసనసభలో ప్రవేశపెడుతూ రివెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు జమీందార్లకు జాగీర్దార్లకు నష్టపరిహారాల్ని బాండ్లు సెక్యూరిటీల రూపంలో ఇచ్చే విషయం రిజర్వు బ్యాంక్‌లో ఆలోచించబడుతున్నదనీ త్వరలో నిర్ణయం గైకొనబడుతుందనీ తెలిపారు తెలంగాణలో జాగీర్దార్లకు 5 కోట్లవరకు, ఆంధ్రలో జమీందార్లకు కోటిన్నరవరకూ ఇంకా నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది

వచ్చే అసెంబ్లీ సెషన్ లో తాను భూసంస్కరణల బిల్లును ప్రవేశపెడుతానని ప్రకటిస్తూ ఆయన యీ సంస్కరణల విషయంలో, రైతుకుప్రాధాన్యత ఉండాలన్న అంశంపై అభిప్రాయభేదాలు లేవనీ కాని తొందరపాటు లేకుండా ఒక క్రమం ప్రకారం శాంతియుతంగా సంస్కరణలు తేవాలని ప్రభుత్వం భావించిందనీ సేకరించే భూములకు నష్టపరిహారం ఇస్తూ వ్యవహారమంతా చక్కగా నిర్వహించుకుపోవాలనీ పేర్కొన్నారు

ఆంధ్ర ఇనాముల రద్దుచట్టం తెలంగాణకు కూడా విస్తరింప బడగలదని శ్రీ వెంకట్రావు యీ సందర్భంగా తెలిపారు

మత్తా శాతం తగ్గింపు

వ్యస్తుతం రాష్ట్రంలో భూశాముందుకు కౌలుదారు చెల్లించే మత్తా 50 శాతం వరకూ ఉందనీ కాని త్వరలో రాష్ట్రంలో యిది ఫలసాయంలో ఆరోవంతు మాత్రమేనని కాగా యీ మత్తాశాతం చాలవరకు తగ్గించాలని ప్రభుత్వం నిశ్చయించిందనీకూడా రివెన్యూమంత్రి నేడు ప్రకటించారు

అంజర్లు లావునీ భూములు హరిజనులకు ఇతర వేదలకు పంపిణీచేసే ముందు అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులతోనూ ప్రభుత్వం సంప్రదిస్తుందనీ యీ విషయంలో ముసాయిదా నిబంధనలు తయారైనాయనీ ఆయన చెప్పారు

రెవిన్యూ చట్టాల సమీకరణ

ఆంధ్ర-తెలంగాణ ప్రాంతాలలోని రెవిన్యూ చట్టాల సమీకరణ కృషి సంతృప్తికరంగా సాగుతున్నట్లుకూడా ఆయన అన్నారు సమీకృత చట్టాలు ఆమోదింపబడే ముందు మంత్రివర్గ స్థాయిలో పరిశీలింపబడుతాయట

భూమి సమ్ము విధింపును హేతులంద్ధం కావించేందుకు రెవిన్యూ విచారణ సంఘం నివేదికకోసం చేసిఉన్నామనీ రాష్ట్రంలో ఒకే తీరు గ్రామాధికారుల పద్ధతి ఉండాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ రెవిన్యూ చట్టాల సమీకరణకు ముందు తెలంగాణ ప్రతినిధిగా మంత్రి శ్రీ కెవి నరసింగరావు కూర్చొని పరిశీలిస్తామనీ కూడా ఆయన పేర్కొన్నారు ఎక్కువ ఉద్యోగులను నియమించి సర్వే సెటిల్మెంటు పనులు కూడా త్వరలో ముగిస్తున్నామని ఆయన అన్నారు

హైదరాబాదు కౌల్దారీ చట్టంలో సవరణ

హైదరాబాదు కౌల్దారీ చట్టంలోని 47 సెక్షన్‌ను సవరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు కూడా రెవిన్యూ మంత్రి నేడు తెలియబరిచారు ఈ సెక్షన్ ప్రకారం జిల్లా కలెక్టర్ల అనుమతి పొందకుండా భూములను మరొకరి పేరిట మార్చడం మున్నగు వ్యవహారాలు జరుగరాదు అయినా ఇటీవల యీ మార్పిడి జరుగుతున్నది పైగా యీ మార్పిడిని గుర్తించాలని ఆందోళన కూడా ఉంది మొత్తం రాష్ట్రానికి ఒకే శాసనం వర్తింపచేయాలి కనుక యీ సమస్య కొన్నాళ్లు వాయిదావేద్దామని ఒకప్పుడనుకున్నాం కాని ఆ శాసనం ఆమోదానికి మరింతకాలం పడుతుంది కనుక ఎగువ సభ కూడా పరిశీలించాలి కనుక ప్రభుత్వం ప్రస్తుతం సెక్షన్‌ను సవరించాలనితలపోస్తున్నదని శ్రీ వెంకట్రావు వివరించారు

రెవిన్యూశాఖదిమాండ్లపైచర్చలో పాల్గొంటూశ్రీవి శ్రీరామ్మూర్తి(సోప) లోర్డాఫ్ రెవెన్యూను, జిల్లా కలెక్టర్ల వ్యవస్థనూ రద్దుపరచాలనీ జిల్లా పరిపాలనా భారం పరిషత్తులు ఎన్నుకొనే జిల్లా కౌన్సిళ్ళకు అప్పగించాలని కోరారు- భూసంస్కరణలకై జరుగుతున్న ఆలస్యాన్ని ఆయన విమర్శించారు శ్రీ పి వి రాజేశ్వరరావు (కాం) గ్రామాధికారుల్లో వతన్ దారీ పద్ధతిని రద్దుపరచాలనీ అందులోటులో లేకుండాఉన్న రెవిన్యూ జిల్లాను పునర్నిర్మించాలనీ అభ్యర్థించారు శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ (కాం) త్వరగా భూసంస్కరణలు ప్రవేశపెట్టాలనీ అనేక ప్రాజెక్టులువచ్చి వ్యవసాయ భూముల ధరలు పెరిగిపోతున్నాయనీ కాగా భూసంస్కరణల్ని అలస్యంచేస్తే నష్టపరిహారం చెల్లింపు అధికం కాగలదనీ హెచ్చరించారు అధికోత్పత్తికై సహకార వ్యవసాయం అనులు జరుపాలని శ్రీ బి విసుబ్బారెడ్డి (కమ్యూ) కోరారు.

చర్చ రేపుకూడా కొనసాగుతుంది

(యు పి ఐ)

చచ్చి బ్రతికిన 70 ఏండ్ల స్త్రీ

పూనా, మార్చి 10

అంతకుముందు రోజున చనిపోయిందని ప్రకటించబడిన ఒక 70 సంవత్సరాల స్త్రీ కొల్హాపూర్ జిల్లా షిరోల్ తాలూకా ముర్షద్‌పూర్ గ్రామంలో దహనం చేయడానికి కట్టెలపై ఉంచగా లేచి నిలబడింది

కట్టెలకు నిప్పుంటించబోగా "నేను బ్రతికే ఉన్నాను నన్ను కాల్చకండి" అని ఆమె అరిచింది అక్కడున్న వారంతా వెంటనే ఆమెను ఆ కట్టెలనుండి క్రిందికిదించి యింటికి తీసుకొని వెళ్ళారు

కాన్పూరు ప్రాంతంలో 36 గురి అరెస్టు

ఒక కలహం సందర్భంగా రేగిన ఘర్షణలో

కాన్పూర్, మార్చి 10

సాలన్‌పూర్ గ్రామవాసి రామచంద్ర అగ్రామ సర్పంచ్ శ్రీ కాంత్ కు రు 8723 లు అప్పు యిచ్చాడట ఈతను తాను యిచ్చిన అప్పును తిరిగి రాబట్టుకొనుటకు శ్రీ కాంత్ ఇంటికి వెళ్ళగా అతన్ని బాగాకొట్టి గాయపరిచారని యీ సందర్భంలో జరిగిన ఘర్షణలో పోలీసులు 36గురిని అరెస్టు చేశారని తెలుస్తున్నది

ప్లానింగ్ కమీషన్ పునర్నిర్మాణం

మంత్రివర్గంలో జరిగే పనులు కమీషనులో జరగకుండా ఉండేందుకు చర్య

లోకసభలో ఉపమంత్రి శ్రీ మిశ్రా వివరణ

న్యూఢిల్లీ మార్చి 10

ప్లానింగ్ కమీషన్ పునర్నిర్మాణం విషయమై ప్రభుత్వంచే ఆమోదించబడిన ప్రతిపాదనలను లోకసభలో శ్రీమతి కారకేశ్వరి సిన్హా అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ప్లానింగ్ మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎల్ ఎన్ మిశ్రా తెలియజేశారు

ఈపునర్నిర్మాణం కమీషన్ పనిని పునీతం చేయడానికి ఉద్దేశించబడింది కమీషన్ రాజ్యాంగబద్ధమైన విధులు బాధ్యతల్ని మార్చడానికి ఉద్దేశించబడలేదు మంత్రివర్గాలలో జరిగే పని మళ్ళీ కమీషన్‌లో జరగకుండా చేయడానికే ఈ పునర్నిర్మాణం ఉద్దేశించబడింది ప్రోగ్రాం అడ్మినిస్ట్రేషన్ సలహాదారులు ప్లానింగ్ కమీషన్ పనిలో సన్నిహితంగా వ్యవహరిస్తారు ఈ సలహాదారుల నుండి కేంద్ర మంత్రివర్గాలు ప్రయోజనాన్ని పొందేటట్లు తగుచర్యలు గైకొనబడుతాయి

ప్లానింగ్, శాస్త్రీయ, సాంకేతిక మనుష్యశక్తి స్టేటిస్టికల్ సర్వేలు అంతర్జాతీయ వ్యాపారం అభివృద్ధి లతో కూడిన ఒక కొత్త డివిజన్‌ను నెలకొల్పడం, ఇప్పుడున్న డివిజన్లలో ఆర్థిక, స్టాటిస్టికల్ ఇంటి లిజన్స్ సేకరణ శాఖల పునర్నిర్మాణం మున్నగునవి పునర్నిర్మాణంలోని ముఖ్యాంశాలు

ఉత్పన్నమయ్యే సమస్యల్ని మరింత సక్రమంగా ప్లానింగ్ కమీషన్ ఎదుర్కొనడానికి వీలుగా పునర్నిర్మాణం ఉద్దేశించబడిందని పబ్లిక్ మోటారీలకు జవాబిస్తూ శ్రీ మిశ్రా అన్నారు

కమీషన్‌లో వ్యవసాయ ప్రయోజనాలను పరిరక్షించే సభ్యుడుఉన్నాడా అని ఆచార్య ఎన్ జి రంగా ప్రశ్నించాలి లేకుండా వ్యవసాయ ప్రయోజనాల్ని కాపాడగలవారికి ప్రాతినిధ్యమిస్తూ కమీషన్‌ను విస్తరింపజేయరాదా అని ఆయన అడిగారు

భూసంస్కరణల విభాగం ఇప్పుడు విస్తృతపరచ బడుతుందని శ్రీ మిశ్రా అన్నారు కమీషన్ పరిధ్యాన్ని పెంచే ప్రశ్న ప్రస్తుత పునర్నిర్మాణ ప్రతిపాదనలకు మించినదన్నారు దీని అర్థం అలవర్చడంతో పాటు కమీషనుకు పోడ, పొలికి పాయింట్ కమిటీలు నెలకొల్పబడగలవని మంత్రి అన్నారు ఈ కమిటీలు వ్యవసాయ ప్రయోజనాలను పరిరక్షించ వచ్చునన్నారు

ప్లానింగ్ కమీషన్ పునర్నిర్మాణం వలన ప్రభుత్వానికి అంత ఎక్కువ ఖర్చు కాదనీ, నెలకు రు 75,000 అదనపు ఖర్చు తగులుతుందనీ మంత్రి అన్నారు

మెట్రిక్ పరీక్షకు 69 ఏండ్ల వృద్ధుడు

కాశీ మార్చి 9

బనారస్ విశ్వ విద్యాలయ మెట్రిక్యులేషన్ పరీక్షకు బెంగుళూరుకు చెందిన 69సంవత్సరాల హోమియోపతి డాక్టర్ శ్రీ నావిస్ హాజరవుతున్నారు

ఆయన కుమారుడు కెనడాలో వ్యాపారం చేస్తున్నారు కుమార్తె కొలంబో విశ్వ విద్యాలయంలో వైద్యంలో పరిశోధన చేస్తున్నది

ఆయనవిలేఖరులతో మాట్లాడుతూ తాను బెంగుళూరులో ట్యుటోరియల్ పాఠశాలకు హాజరై పరీక్షకు సిద్ధమయ్యానని అన్నారు

అటవీ కళాశాలకై కేంద్రంపై ఒత్తిడి

వ్యవసాయమంత్రి శ్రీతిమ్మారెడ్డి ప్రసంగం: 11 కోట్ల డిమాండ్లకు ఆమోదం

హైదరాబాద్ మార్చి 10

నేడు శాసనసభలో అటవీశాఖ, వ్యవసాయ మత్స్య పశు వైద్య, పరిశోధనా, వ్యాపార విభాగాలకు సంబంధించిన బడ్జెటు డిమాండ్లు- 1 కోట్ల విలువగలవి ఆమోదింప బడ్డాయి

రాష్ట్రంలోగల విస్తృత అటవీ సంపత్తిని వినియోగపరచుకోవలసిన ఆవశ్యకత దృష్ట్యా రాష్ట్రంలో ఒక అటవీ కళాశాల స్థాపనకై కేంద్రాన్ని ఒత్తిడి చేయగలమని నేడు శాసనసభలో తన శాఖ డిమాండ్లపై చర్చ సందర్భంగా వ్యవసాయ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి ప్రకటించారు

శ్రీ తిమ్మారెడ్డి తన శాఖ డిమాండ్లపై చర్చను ముగిస్తూ యీ పరాణి ఎరువులు కెమికల్స్ పంపిణీలో అవినీతి జరిగిందనీ ఈఅలస్యానికిసూయజ్ ప్రతిస్పందన పరిశీలనా వాగన్‌ల సప్లయి లేకుండుట కారణాలనీ చెప్పారు రైతుకు గిట్టుబాటుధర లభిస్తేనే అతడు అభివృద్ధి చెందగలడనీ దేశ ఆర్థిక సుస్థిరతకు రైతుకు గిట్టుబాటుధర లభించడం ప్రధానమనీ ఆయనఅన్నారు

(యు పి ఐ)

శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగానంతరం ఎన్ ఎస్ విలేఖరి ఇలా తెలియపరిచారు

వ్యవసాయ దారుల అభ్యున్నతియే తన లక్ష్యమనీ అందుకై తాను కృషి చేస్తానని వ్యవసాయ దారులను అభివృద్ధి దిశేదృష్టిలో తాను విఫలమైతే రాజీనామా స్వీకరించాలనీ శ్రీ తిమ్మారెడ్డి నేడు అసెంబ్లీలో వ్యక్తపరిచారు. తాను ధరిక భూ స్వాములతో పునర్మాట్లాడుతున్నట్లు ఆరోపించిన కమ్యూనిస్టులకు జవాబిస్తూ ఆయన ఆ ఆరోపణ నిరాధారమన్నారు. అత్యావసర పరిస్థితుల్లో ఆదుకోడానికి దిగుమతులు అవసరం లేదన్న విషయం ప్రస్తావించి దిగుమతులే అక్కర లేకపోతే ఆ అక్కరలేని దిగుమతులు విదేశీ రాజకీయసిద్ధాంతాలుమాత్రమే అన్నారు

వ్యవసాయదారుల కష్టాలు తొలగించడానికి క్రమంగా ప్రభుత్వం పని చేస్తున్నదనీ వేగవంతంగా పనిచేయలేకపోవడానికి ధనాభావమే కారణమనీ ఆయన చెప్పారు ప్రజలకు సర్వజెప్పిన తరువాతనే సహకార వ్యవసాయ విధానం ప్రయోగించబడుతుందని ఆయన ప్రస్తావించారు మైనర్ ఇరిగేషన్ పనులకుకూడా కావలసినంత ఖర్చు ఉంటుందనీ అయినా ఆ డబ్బులకై తాను క్షుద్రపహిస్తానని ఆయన పేర్కొన్నారు కమ్యూనిస్టులు వ్యవసాయకారి కులలో సమస్యలేవీ ఉత్పత్తికి కుంటుపడుతున్నారనీఆయనఅన్నారు ఎదేకీకరణ అర్థించడానికి అనువైన సూచనలు ఇతర పంటలు పండించాలని శ్రీ తిమ్మారెడ్డి సూచించారు మార్కెటింగ్ సమస్యను ప్రభుత్వం ఆలోచిస్తుందనీ రైతులకు మేలుచేకూర్చడానికి సర్వవిధాల సహకరించాలనీ ఆయన అన్నారు

కేమాండ్లు ఆమోదం

ఈరోజు శాసనసభలో వ్యవసాయం (రు 2933400) అడవులు (రు 8,30000) మత్స్య శాఖ (రు 24,00) పశువైద్యం (రు 9423500) పరిశోధనా పథకాలు ((రు 523200) పశుపతి వ్యాపార పథకాలు (రు 6503700) డిమాండ్లు ఆమోదింపబడ్డాయి కోత కీర్తనాలన్నీ తిరస్కరించబడ్డాయి

చర్చలో పాల్గొంటూ శ్రీరంగనాథ మొదలియార్ (స్వతంత్రులు) తన మద్దతుదారుల్ని ప్రోత్సహించి ఎక్కువగా మొక్కలు నాటేవారికి అవసరమైతే తులిపాలనీ అడవుల పెంపకంకై బొగ్గువాడడం మీద కొంత నిబంధన లుంచాలనీ సూచించారు శ్రీ కొడ్డా నరసయ్య (కమ్యూ) సన్నకారు రైతులను ఇవ్వని పట్టాలవల్ల పీడింపబడి లేక రైతులు పన్నుల భారంవల్ల క్రుంగిపోతున్నారన్నారు శ్రీ ఎం రంగయ్య (కాం) రైతులు కాగుపడాలంటే భూసంస్కరణలే శరణ్యమన్నారు

(వార్తలు చదవండి)

మేధావులంతా మద్యం సేవించేవారేనట!

వారి ఇతర లక్షణాలను గూర్చి ఒక బ్రిటిష్ డాక్టర్ వివరణ

లాస్ ఏంజిల్స్ మార్చి 10

ప్రపంచంలోని మేధావులంతా మగుపాయిలే అనీ లేదా సుస్థిర చిత్త స్థాయి లేనివారే అనీ నేడొక ఇంటర్వ్యూలో బ్రిటిష్ రాయల్ మెడికల్ సొసైటీ మాజీ అధ్యక్షుడు డా॥ గ్రీన్‌బ్రిడ్జ్ ప్రకటించాడు అసలు మహిళల్లో మేధావులు లేనే లేరని కూడా ఆతడభిప్రాయపడ్డాడు సాధారణంగా మేధావులంతా 5 అడుగుల 80 అంగుళాల పొడవుకన్న తక్కువ వారేనట అయితే యీ మేధావులందరూ నవుంపకులో లేదా శాం ప్రకోపం కలవారో అయిఉన్నారనీ ఎన్నడూ వీరికి తిరిగి మేధావులు పుట్టడం సంభవించలేదనీ డా॥ గ్రీన్ అన్నాడు మద్యపాన ప్రమాదపు నిరోధానికై శాస్త్రీయంగా సాగుతున్న ప్రగతివల్ల అసలు ఇక ముందు మేధావులే ప్రపంచంలో కనపడకపోవచ్చునని కూడా ఆయన అన్నాడు

(యు పి ఐ)

తెనాలి మున్సిపల్ కౌన్సిల్ నుండి పదిమంది రాజీనామా

"సిటిజన్స్‌ఫ్రంట్" పాలన పద్ధతులకు నిరసన

తెనాలి, మార్చి 10

తెనాలి మునిసిపల్ కౌన్సిల్‌లోని ప్రతిపక్షసభ్యులు పదిమంది, మెజారిటీ పార్టీపాలన వ్యవహారాలతో పరిభవించక నిరసన సూచకంగా సభ్యత్వాలకు రాజీనామాలిచ్చారు

రాజీనామాలను యిచ్చిన సభ్యులు వీరు ఆవులగోపాల కృష్ణమూర్తి, కిరిపురపు శ్రీరాములు సూర్యదేవర లక్ష్మీనారాయణ ధారా చన్నయ్య, దొంతురెడ్డి కాశిరెడ్డి తవ్వా శ్రీరాములు, వేమూరి వేంకటసుబ్బారావు, మంగమూరి రాఘవయ్య కుక్కల వీరయ్య గాదవర్తి చంచయ్య ఈ సందర్భంగా స్థానిక రణరంగ చౌకులో జరిగిన బహిరంగసభకు జెట్టి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు

ప్రతిపక్షనాయకుడు ఆవులగోపాల కృష్ణమూర్తి యీసభలో ప్రసంగిస్తూ యిట్లా అన్నారు -

"ఇది స్వపరిపాలనా రంగములో వినూత్న సంఘటన ప్రతిపక్షంవారు 10మందిగా రాజీనామా యివ్వటం అపూర్వం ఈ కౌన్సిల్ మెజారిటీపార్టీ ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు ప్రజాపార్టీ వగైరాల కలయిక సోషలిస్టు శ్రీనన్నపనేని వేంకట్రావు వైస్ చైర్మన్ కమ్యూనిస్టు శ్రీ రావిఅమ్మయ్య ఉపనాయకులు నిజంగా ఆపార్టీలకు నైతిక దృష్టిపుంటేవీరిపర్యవర్తనలనుసరిరిద్దాలి

'సిటిజన్స్‌ఫ్రంట్' కౌన్సిల్ నిరంకుశస్థాయిగాచేసింది కమీటీల అధికారాలన్నీ 3 కమిటీలకు సంకరించి కమిటీలలో మా పరిమాణికి ప్రాతినిధ్యం లేకుండాచేసి, ఆ కమిటీలలో ఏముగ్గురో కూర్చుని నిర్ణయిస్తున్నారు యిది కేంద్రీకృత పాలనగా మారినది

గత20మాసములలో మేముపంపిన వాల్గువందలప్రతిపాదనలలో నొక్కటి కూడా మంజూరు చేయకపోగా చెల్లగవ్వ ఖర్చుపెట్టకుండాచేశారు మేము వుండిచేసేరిమిటాప్రశ్న అన్నపదేపదే వచ్చింది పంపులువేస్తే అన్ని మెజారిటీ వారి వార్డులోనే వేస్తారు రోడ్లు వేస్తేకూడ అంతే లోగా మంజూరు అయిన వాటిని వ్యతిరేకపార్టీవారికని యీ కౌన్సిల్ రద్దుచేయండి పన్నుల ఆదాయవిషయములో మెజారిటీపార్టీ చేసిన అవకతవకలు లెక్కలేవు బంధుప్రీతికి యిది నిలయం ఇక ఉద్యోగాలగురించి చెప్పనే అక్కరలేదు ప్రజాసోషలిస్టు కమ్యూనిస్టుపార్టీలవారికి యిచ్చారు

ప్రాథమిక విద్యకు తిలోదకాలు యిచ్చి, ప్రాథమిక విద్యలోని డబ్బును సెకండరీ విద్యకు వినియోగించాలని 90000 వరకు బడ్జెటులో మంజూరు చేశారు ఉరిరెవ్వు నిధినుండి 20000 లైటింగు నుండి 20000 వైర్మన్ గారివార్డులో మిడిల్ స్కూలుకు ఎలియోగం చూపారు ఈ వైపక్షను మంజూరుకాలేదు బహిరాయుల్కువిరుద్ధం

నీటి సరఫరా డ్రైయినేజి క్రింద 11 లక్షలనిధి వున్నది ప్రభుత్వం చెప్పనటుల స్థానికంగా అప్పులు తీసుకొని స్కీము ఎందుకు నడుపరు?

28-2-48 నాడు కౌన్సిల్ ఆమోదించిన బడ్జెటు అర్థంలు మీటింగులో

(6 వ కాలం చూడుడు)

అవసరమైనప్పుడు మజ్లిస్ పై తగు చర్యను గైకొనగలం

మత సంబంధం లేదని చెబుతున్నా ఆసంస్థ పాతధోరణిలోనే పనిచేస్తున్నదని ముఖ్యమంత్రి

అసెంబ్లీలో మజ్లిస్ పునరుద్ధరణపై ప్రశ్నలు

హైదరాబాద్, మార్చి 10

ప్రభుత్వం మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ కార్యకలాపాల్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నదనీ, అవసరమైనప్పుడు దానిపై గట్టి చర్యలు గైకొనడానికి వెనుదీయవనీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర శాసనసభలో నేడు ప్రకటించారు

శ్రీ పి వి రాజేశ్వరరావు, బిస్వ మూణయ్య అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నలపై మజ్లిస్ పునరుద్ధరణ విషయమై నేడు రాష్ట్ర శాసన సభలో అనేక ఉప ప్రశ్నలు అడగబడినవి

ముఖ్యమంత్రి ఉపప్రశ్నలకు జవాబిస్తూ యిటీవల మజ్లిస్ ఊరేగింపులు తీసి మసీదులలో బహిరంగ సభలు జరిపి ముస్లింలు అధికంగా, సాంఘికంగా వెనుకబడి ఉన్నారనీ వారి సముద్ధరణకు రాజకీయాలలో పాల్గొనాలనీ వారు ప్రసంగాలు చేసినట్లు ప్రభుత్వానికి తెలియవచ్చిందన్నారు అయితే నగరంలోనేగాని యితర చోట్ల మజ్లిస్ పని చేయడంలేదు నగరంలోకూడ ముస్లింలలో చాలమంది మజ్లిస్ ను వ్యతిరేకిస్తున్నారు అని ముఖ్యమంత్రి అన్నారు

రజాకార్ నాయకుడు కాశింరిజ్వీ పూనా జైలునుండి విడుదలై పాకిస్తాన్‌కు వెడుతూ హైదరాబాద్‌లో ఒక వారంరోజులు గడపిన సమయములో మజ్లిస్ ఉద్ధరణకు కొంత కృషి చేశాడనీ, అయితే అతడు కరాచీ వెళ్ళిన తరువాత యిది చప్పబడిపోయిందనీ, మళ్ళీ యిప్పుడే ఈ విషయమై కొంత ఆలజడి వినబడుతున్నదనీ ముఖ్యమంత్రి అన్నారు.

మార్చి 2 వ తేదీన మజ్లిస్ నాయకుడు అబ్దుల్ వహీద్ ఆవాసీ యింట జరిగిన సభకు 8000 మంది హాజరైనారని ముఖ్యమంత్రి అన్నారు రాష్ట్రం ముస్లింలేగాక దేశంలోని ముస్లింలంతా ఈ సంస్థను బలపరుస్తున్నారని మజ్లిస్ నాయకులు ప్రకటించడం వింతగా ఉన్నదన్నారు

జిల్లాలలో మజ్లిస్ కార్యాలయాలు నెలకొల్పబడినట్లు ప్రభుత్వోద్యోగులు దానిని బలపరుస్తున్నట్లూ తనకు తెలియదని ముఖ్యమంత్రి అన్నారు అలాంటిదేగైనా జరిగితే ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావలసిందని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వం వారిపై కఠిన చర్యల్ని గైకొనగలదని ముఖ్యమంత్రి అన్నారు

మజ్లిస్ కార్యకలాపాలు మత సంబంధమైన కలతలకు దారితీయగలవనీ, అవి నిర్మూలనానికే పట్టకరంగా పరిణమించగలవనీ ముఖ్యమంత్రి అన్నారు మజ్లిస్ నాయకుల కార్యకలాపాలపట్ల మైనారిటీ వర్గం నష్టపడటం తనకు యిష్టం లేదు గనుక ప్రస్తుత పరిస్థితి తనకు చాల విచారాన్ని కల్గిస్తున్నదనీఆయనన్నారు యిప్పుడైనా మజ్లిస్ నాయకులు అట్టి కార్యకలాపాలను వర్జించాలనిఆయనన్నారు

ఆ సంస్థ మంచిహితమైనదని నిర్వాహకులు ఎంత చెప్పినా దాని కార్యకలాపాలు గతంలోని వాటికివలెనే ఉన్నవనీ అయితే కొత్తమునుగులో ఆవని అరగడమే నేటి మార్పు అనీ ముఖ్యమంత్రి అన్నారు

మజ్లిస్ తరపున ఏర్పాటు చేయబడిన ఏ సమావేశంలోనూ ఏ మంత్రీ పాల్గొనడం సరికాదని ముఖ్యమంత్రి అన్నారు మంత్రివర్గంలోని ప్రతి సభ్యుడూ ఈ భావాన్నే కలిగి ఉన్నారు (ఆర్థికమంత్రి శ్రీ గోపాల రెడ్డి యిటీవల మజ్లిస్ నాయకుడు అధ్యక్షత వహించిన ఒక సభలో పాల్గొనడం పాఠకులకు విదితమే)

కాశ్మీర్‌లో షేక్ అబ్దుల్లాకు సహాయం చేయడానికి హైదరాబాద్‌లో సభలు ఏర్పాటు చేయబడుతున్నాయని ప్రశ్నించగా రాష్ట్రం వెలుపల ఏమి జరుగుచున్నదో తనకు తెలియదనీ, హైదరాబాద్‌లో ఏమిజరుగుచున్నదో గమనిస్తున్నాననీ ముఖ్యమంత్రి అన్నారు

కరాచీ- హైదరాబాద్ మైత్రీ సమితి ఏర్పడిన విషయమై ప్రశ్నించగా ఆ విషయం తనకింతవరకూ తెలియదన్నారు అయితే ఉభయ ప్రాంతాల ప్రజలమధ్య సాంస్కృతిక సంబంధాల్ని పెంపొందించడానికే అది ఏర్పడినట్లు గతరాత్రి తనకెవరో చెప్పారన్నారు ఇంతవరకూ కరాచీ యువకులకు హైదరాబాద్ బాలికలనే పెండ్లిచేస్తున్నందున, హైదరాబాద్ యువకులు కరాచీ బాలికల్నికూడ పెండ్లిచేయడానికి వీలుగా ఈ సంఘం ఏర్పడినదట (ఆర్థికమంత్రి శ్రీ గోపాల రెడ్డి ఈ సంఘ ప్రారంభోత్సవంలో పాల్గొనడం పాఠకులకు విదితమే)

తెలంగాణ ఉద్యోగుల కష్టనష్టాల పరిశీలన

త్వరలో ప్రభుత్వంచే ముగ్గురు అధికారుల కమిటీ నియామకం

హైదరాబాద్, మార్చి 10

తెలంగాణ ఉద్యోగుల కష్టనష్టాలను గురించి పరిశీలన జరిపేందుకు ముగ్గురు అధికారులతో కూడిన ఒక కమిటీని ప్రభుత్వం నియమిస్తున్నట్లు తెలుస్తున్నది

ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శితోపాటు తెలంగాణకు చెందిన ఇద్దరు సీనియర్ అధికారులుంటారు

కోరు సౌకర్యాలకుగాను ఖర్చు

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఈవేళ సమావేశమై దక్షిణమండల కౌన్సిల్ ఏర్పరచిన ఉపసంఘానికి శాసనాధికారాలతో రాజీనామాలు ఆమోదించింది ఈ ఉపసంఘంలో శ్రీ కళా వెంకట్రావు (ఆంధ్రప్రదేశ్) మీనన్ సి సుబ్రహ్మణ్యం (మద్రాసు), అచ్యుత (కేరళ)

పంచదార ఫ్యాక్టరీల సమీపంలో రోడ్ల నిర్మాణానికై 20 లక్షలను రోడ్లనిర్వహణకు 65 లక్షలను (ఇందులో జిల్లాబోర్డుల రోడ్ల నిర్వహణకై 25 లక్షలు) మంత్రిమండలి మంజూరు చేసింది

(యు పి ఐ)

(7వ కాలం తరువాయి)

చేశారు అది శాస్త్ర విరుద్ధం వైగా 24 గంటల నోటీసు కూడ కాదు అందుకే ప్రతిపక్షాలవారు వాకౌటు చేశారు

ప్రస్తుత పాలన అవినీతికి కేంద్రంగా అరాజకతకు నిలయంగా మారినది కౌన్సిల్ ఒక గుమస్తాయింట్లో గుమస్తాల మీటింగుపెట్టి కమీషనరుపై తన కున్న కోపాన్ని తీర్చుకోటానికి అందరికి గుమస్తాలని సెలవుపెట్టమన్నాడు ఇదేనా పాలన యిదేనా కర్తవ్యనిష్ఠ

వైగా 28-2-58 మీటింగు మినిట్సును మీటింగు దరిమిలా వైర్మన్ దిద్దడు ఇవన్నీచూచి ప్రభుత్వానికి కను విప్పుగా ఉండడానికి ప్రజాస్వామ్య రక్షణకుగానుమేమురాజీనామా మంచిదనుకునిచేశాము- (ఒ వి-)

అనకాపల్లిలో బెంచికోరు

హైబ్రాబాదు మార్చి 9

రెండవ తరగతి మేజిస్ట్రేటు సాధారణాధికారాలతో శ్రీయుతులు ఎన్ శ్రీనివాసరావు జి వి రామయ్య బాబుగార్లు అనకాపల్లి బెంచికోర్టు సభ్యులుగా నియమితులయినారు

మూడవతరగతి మేజిస్ట్రేటు అధికారాలతో శ్రీయుతులు జి శేషగిరి రావు, దేవుల చిరంజీవి యం వెంకటేశ్వరరావు వి రామారావు, శ్రీమతి గంధి రాజకుమారి గార్లు ఆదేకోర్టు సభ్యులుగా నియమితులైనారు

పాలకుర్తి మున్సిపల్ కౌన్సిల్

మెజారిటీ పార్టీ పాలన పద్ధతులపై నిరసన

పాలకుర్తి, మార్చి 10

పాలకుర్తి మున్సిపల్ కౌన్సిల్ లోని ప్రతిపక్షసభ్యులు పదిమంది మెజారిటీ పార్టీ పాలన వ్యవహారాలతో పరిభవించక నిరసన సూచకంగా సభ్యత్వాలకు రాజీనామాలిచ్చారు

రాజీనామాలను యిచ్చిన సభ

గాలాశము గాతిరిగి
ఊపిరిపీల్చండి
ఉబ్బసము కొరకు
ELIXIR EFELIN
(ఎల్జిగిర్ ఎఫిలిన్)
ఉబ్బసము మరియు దీనికి సంబంధించిన వ్యాధులన్ని నివారణచేయుటకు అద్భుతమైన ఔషధము
ఇన్‌డొకొ రెమిడీస్
లిమిటెడ్
457 సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌రోడ్
బొంబాయి-4
సోల్ డిస్ట్రిబ్యూటర్స్
ఆంధ్రప్రదేశ్, మరియు బెరంగాబాద్, భీర్, ఉస్మానాబాద్ పర్భని, గుల్బర్గ, రాయ్‌చూర్ & బిదర్ జిల్లాలకు
మెసర్స్ గణేశ్ ఏజన్సీస్
సుల్తాన్‌బజార్ హైదరాబాద్

6 వ సంయుక్త వారము.



దీపక్ మహల్
హైదరాబాద్
శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల
Cima

ఉచితం



బాల్ కాలాతేల్ నం 501 సహజంగా కేశవృద్ధికి పనికివచ్చు విటమిన్ కలది బట్టతలను కూడ మాపును కుదుళ్లనుండి తెల్లబారిన కేశాలను సహజమైన నలుపురంగుకు మార్చును కండ్లకు చలువ చేయును సీసా ఖరీదు రు 2-50 3 సీసాలు రు. 6-50
ఈ తలనూనెను ప్రచార మొనర్చు నుద్దేశముతో ఒక సీసా కొన్నవారికి ఒక కొత్త బంగారం ఉంగరము, ఫ్యాన్సీ రిస్ట్‌వాచ్, 3 సీసాలు కొంటే 4 ఉంగరాలు 4 వాచీలు ఒకేసారి ఇవ్వబడగలవు
Navajivan Pharmacy
(G P H)
Faridabad (Near Delhi)

మార్చి 11 12, 13 తేదీలలో
సా॥ 2-30 గం॥ ప్రత్యేకమ్యాటిని
వదినెగారి
గాజులు
(తెలుగు)
అంజలి, జమున, అమర్‌నాథ్, చలమ్
దీపక్ మహల్ టాకీస్
(ఫోన్ 2697)
తగ్గింపు రేట్లు

అమ్మకమునకు
హైదరాబాద్-(ద) పారిశ్రామిక సంస్థలు గల ప్రదేశములోను సనత్‌నగర్ రైల్వేస్టేషనుకు సమీపములోను గల ఒక సూపర్ మిల్లు పెట్టబడి పెట్టగలవారికి మంచి అవకాశము సంప్రదించండి
BOX No 29,1958
C/o Golkonda Patrika
Hyderabad-Dn

హేవళంబి సం॥ ఫాల్గుణ బ॥ సప్తమి
తె 4-37 అనూ రా 7-51
రా వ 1-26 మొ 8-2 వరకు
(శాలివాహనశకము 20-12 1879)
1958 మార్చి 11 మంగళవారము

అద్వైతము : అభిన్నత

"మనము ఎవరినీ చూచి భయపడవలసిన పనిలేదు లోకమంతయు ఒక్కటే," అని తలచి మీ మీజీవితములలో అద్వైతమును, అభిన్నతను అనుష్ఠించండి. అప్పుడు లోక మంతయు వేదాంతమును, తత్త్వజ్ఞానమును అంగీకరింపగలదు"

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 మార్చి 11
మంగళవారము

ఇంగ్లీషు బోధనలో శిక్షణ

ఎవరు యెన్ని మాటలు చెప్పినప్పటికిని మన ప్రభుత్వ వ్యవహారాలలోను, మన విద్యా విధానములోను ఇంగ్లీషుకుగల స్థానము అత్యంత ప్రధానమైనది మన పరిపాలనా వ్యవస్థ, మన శాసనసభలు, వాటికి బాధ్యత వహించు ప్రభుత్వాలు తత్సంబంధమైన పార్లమెంటరీ సాంప్రదాయాలు, మన న్యాయ పరిపాలనా విధానము, మన పీనల్ కోడ్, ఎవిడెన్సు ఆక్టు మొదలైనవన్నియును ఆంగ్ల దేశమునుండి దిగుమతియైనవను సత్యము నిర్వివాదాస్పదమైనది ఈ వ్యవస్థలన్నింటిని ఇంగ్లీషు దేశమునుండి తీసికొనుటలో ఆక్షేపణ లేనప్పుడు కేవలము ఇంగ్లీషు భాషను ఆక్షేపించుటలో అర్థము లేదు ఇంగ్లీషుభాషను పూర్తిగా మన దేశమునుండి బహిష్కరించి మన వ్యవహారాలను జరుపుకొను పరిస్థితిలో యీనాడు మనము లేము ఇంకను చాల కాలము వరకు ఇటువంటి పరిస్థితి మన దేశములో కలుగజాలదు

ఈ దృష్ట్యా ఇంగ్లీషు భాషాభివృద్ధిని గూర్చి ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవశ్యకత స్పష్టమగుచున్నది ఈనాడు మన దేశములో ఇంగ్లీషుభాషా ప్రమాణాలు పడిపోయినవి విశ్వవిద్యాలయాలనుండి డిగ్రీలనుపొందిన యువకులు ఆంగ్లభాషలో తమ అభిప్రాయాలు ప్రకటించు శక్తి కలిగియుండుటలేదు నాలుగు మాటలు చక్కగా మాట్లాడుటకు గాని, నాలుగు పంక్తులు తప్పులు లేక వ్రాయుటకు గాని మన పట్టభద్రులలో చాలమందికి సమర్థత లేకపోవుట అత్యంత శోచనీయము ఈ పరిస్థితి కేవలము ఇంగ్లీషుభాషమట్టుకే పరిమితము గాక, మాతృభాషలు మరియు ఇతరవిషయాలు అన్నింటికిని వర్తించుచున్నది దిగజారిపోవుచున్న విద్యాప్రమాణాలు యీనాడు ఆమూలాగ్రము మన విద్యా వ్యవస్థయై, ప్రత్యేకతయై యున్నది ఇంగ్లీషుభాషా ప్రమాణాలను అభివృద్ధిచేయు ఉద్దేశముతో భారత ప్రభుత్వము హైద్రాబాదులో నొక శిక్షణాలయమునుస్థాపించుటకు కొంత కాలము క్రింద నిర్ణయించియుండెను ఆ నిర్ణయము త్వరలో అమలుజరుగగలదని తెలుసుకొనుటకు మిక్కిలి సంతసించుచున్నాము ఈ విధముగా ఆంగ్లభాషాభివృద్ధికి అవసరమైన శిక్షణాసంస్థను హైద్రాబాదు నగరమున త్వరలో స్థాపించుటకు నిర్ణయించిన భారత ప్రభుత్వమును అభినందించుచున్నాము.

విద్యాప్రమాణాల అభివృద్ధి కొరకు అన్నిటికన్న ముఖ్యమైనది బోధనా ప్రమాణాలను అభివృద్ధి గావించుట. త్వరలో హైద్రాబాదు నగరమున స్థాపించనున్న శిక్షణాలయము నందు బోధనాప్రమాణాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలకు పాఠ్యప్రణాళికాది విషయాలలో తగిన సలహాను యిచ్చుటతోపాటు ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణనిచ్చుటగూడ ఒక ప్రధానమైన అంశముగా నుండుట చాల సముచితముగా నున్నది విదేశభాషను బోధించుటకు అతినవీనమైన పద్ధతులను అన్వేషించి, దక్షిణ ఆసియాలోని ఇతర దేశాల ఆంగ్ల ఉపాధ్యాయులకుగూడ శిక్షణనిచ్చుటకు యీ సంస్థ ఉద్దేశించుచున్నది

ఈ సంస్థకు సంబంధించిన నియమావళి వివరాలు కొన్ని పత్రికలలో ప్రకటితమైనవి ఈ సంస్థ నిర్వహణకొరకు ఒక ప్రత్యేక కార్యనిర్వాహకవర్గము యేర్పాటు చేయబడినది, ఇందులో ఆంగ్లభాషా ప్రవీణులైన అనుభవజ్ఞులుకలరు కార్యనిర్వాహకవర్గానికి తగినంత స్వాతంత్ర్యము యీయబడినది ఈ సంస్థకు బ్రిటిష్ కౌన్సిల్ ఫోర్డు ఫౌండేషన్‌నుండి సహకారము లభించగలదని తెలియుచున్నది ఈసహకారము అధ్యాపకపదవులరూపమునను విద్యార్థి ఉపకారవేతనాల రూపకముగను ఉండగలదు ఈ సంస్థను ప్రారంభించుతేది ఇంకను నిర్ణయించినట్లు కానరాదు మొత్తముమీద యీ సంస్థ సత్వరముగా అనగా విద్యాసంవత్సరమునుండియే ప్రారంభమయి తన పనిని విజయవంతముగా కొనసాగించగలదని ఆశించుచున్నాము

హైవేస్ కార్మికుల నిర్ణయం

మార్చి 16 నుండి చిహ్నాపూర్వకమైన సమ్మె జరుపుటకు

హైద్రాబాద్, మార్చి 10

9-3-58 రోజున హైద్రాబాద్ హైవేసీ కార్మికుల మీటింగు ట్రేడ్ యూనియన్ ఆఫీసులో జరిగింది ఇందులో రు 61-1-0 అదనపు కరువు భత్యం ప్రభుత్వం ఇవ్వనిపక్షాన 18 మార్చినుండి చిహ్నాపూర్వకసమ్మెచేయడానికి తుది నిర్ణయం తీసుకొనబడినది తర్వాత ఊరేగింపు బహిరంగ కార్మికులు హైవేస్‌మంత్రి ఎం నరసింగరావుగారి ఇంటికివెళ్ళి వారిని కలసినది కార్మిక ప్రతినిధులు శ్రీ పెంటయ్య లక్ష్మీదాస్‌గారలు మంత్రి నత్తమునికలసి కార్మికుల ఇబ్బందులు కోర్కెలు తెలుపుకొనవలసినది మంత్రిగారు కార్మికులకోర్కెలు న్యాయసమ్మతమైనవేనని తమ సానుభూతిని ప్రకటించారు

ప్రభుత్వ పారిశ్రామిక, ఇతర సంస్థలు

కార్మిక ప్రతినిధుల సమావేశం

హైద్రాబాద్, మార్చి 10

ప్రభుత్వ పారిశ్రామిక మరియు ఇతర సంస్థల కార్మిక ప్రతినిధులసమావేశం (ఆంధ్ర) తెలంగాణా ఉభయ (ప్రాంతాల వారిది) మార్చి 16వ ప్రకాశపగిర్జికోటలో జరుగుతుంది ఇందు చేతనము, ఉద్యోగపరిస్థితులు, ప్రభుత్వ కార్మిక విధానం మున్నగు అంశాలు చర్చింపబడుతవి

దేశభవిష్యత్ నిర్ణేత కర్షకుడే

అధికాహారోత్పత్తికి అతనికి అన్నివిధాలా సహాయంచేయాలని నెహ్రూ

పరిశ్రమల అభివృద్ధికి ఆహారోత్పత్తి అతిముఖ్యం

న్యూఢిల్లీ, మార్చి 10

ప్రధాని నెహ్రూ నేడిక్కడ విజ్ఞాన భవనంలో భారత వాణిజ్య మండలి వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ ప్రభుత్వం ప్రతిపాదించినపన్నులు తప్పనిసరి అయినవన్నారు అయినా వాటి వివరాలపై చర్చలు జరపడానికి పరిశ్రమల ప్రతినిధులతో చర్చలు జరపడానికి తాము సిద్ధమేనని నెహ్రూ అన్నారు

సైనిక విషయకంగా ఎక్కువగా విదేశాలపై ఆధారపడితే ఒకదేశం తన స్వాతంత్ర్యాన్ని కోల్పోగలదనీ, అదేవిధంగా ఎక్కువగా యితరదేశాల ఆర్థిక సహాయంపై ఆధారపడితే ఆ దేశపు ఆర్థిక స్వాతంత్ర్యం పరిరక్షణ వీలుకాదనీ ఆయనన్నారు

పంచవర్ష ప్రణాళికకు ఎక్కువ ధన సంపత్తిని సాధించడానికి అనుగుణంగా పన్నుల ప్రతిపాదనల్ని గురించి పరిశీలించాలనీ, సహజంగా ఈభారం చాలమంది పారిశ్రామిక వేత్తలపైన దేశంలోని తదితర ప్రజలపైన పడుతున్నదని ఆయనన్నారు

విశాల దృక్పథం అవసరమని తాను వ్యక్తిగతంగా భావిస్తున్నానని శ్రీ నెహ్రూ అన్నారు ఈ ప్రశ్నను చాల జాగ్రత్తగా ఆలోచించాలి ఎక్కువగా లెల్లించేవారిమండి ఎక్కువ పన్నును లాగాలి అయినా మనం విశాల దృక్పథాన్ని వర్జించకూడదు స్వాతంత్ర్యానికి పూర్వం స్వాతంత్ర్య సాధనకు యిప్పుడు ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు తాను కృషిచేసినట్లే తాను ఈ విశాల దృక్పథాన్ని అనుచరించగలమన్నారు

"ఈ సమరాన్ని వర్జించడం భారత ప్రధాని చేయవలసిన పనికాదు నేను రిటైరయ్యే సమయానికి మరేదయినా చేయవచ్చు నేను అధికారంలో ఉన్నంతకాలం భారతప్రజల బాగుకు దేశపు స్వాతంత్ర్యసాధనకు కృషి చేస్తాను ఇది నామందున్న గురుతర బాధ్యత మనలో ప్రతిఒక్కరి బాధ్యత కూడ యిదే, ఈ ఆశయ సాధనలో మీయొక్కయు ప్రతివారియొక్కయు సహకారాన్ని ఆర్థిస్తున్నాను' అని శ్రీ నెహ్రూ అన్నారు

గత సంవత్సరంలో మనల్ని అనేక యిబ్బందులు ఎదుర్కొన్నవని శ్రీ నెహ్రూ అన్నారు కొంతవరకూ ఈ యిబ్బందులు యిప్పుడు తగ్గినవి తాను బడ్జెటు ప్రసంగాన్ని చేసేటప్పుడు మనం సాధిస్తున్న అభివృద్ధిని స్పష్టమైన భాషలో చెప్పలేక పోయాను శక్తి నంతమైన పదాల్ని ప్రయోగించడం మంచిదికాదు

కొన్ని యిబ్బందులు మాత్రం మనల్ని ఎదుర్కొంటున్నవి మరి, స్నేండ్లవరకూ అవి తప్పవు అయితే ఈ పరిస్థితినుండి మనం బయటపడగలం అని ఆయనన్నారు

విదేశీ ఎక్స్ఛేంజిపరిస్థితికి సంబంధించినంతవరకూ గత సంవత్సరం మనం చేసిన కృషిఫలించినది మన రిజర్వులు వ్యర్థమై పోవడాన్ని మొదటిసారిగా అరుపులో పెట్టాం మనం ఈ పథాన్నుండి భిన్నమార్గాన్ని అనుచరించకూడదు అయినా మన ఉత్పత్తి విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలి

విదేశాలనుండి మనకు చాల సహాయం అందింది ఇకముందుకూడ కొంత సహాయం లభించనున్నది ఇది మన యిబ్బందుల్ని కొంతవరకూ తగ్గించినది

విదేశీ ఎక్స్ఛేంజి పరిస్థితి పైత్వరలో వివరాల్ని ప్రకటిస్తామని శ్రీ నెహ్రూ అన్నారు వచ్చేకొద్ది సంవత్సరాలలో మనం ఎగుమతి చేయగలిగినంత ఉత్పత్తిచేస్తాం రక్షణ వ్యయాన్ని కూడ తగ్గించుకోగలం

అయితే ఆహారోత్పత్తిని అధికం చేయడానికి మనం ఎంతో కృషి జరపవలసి ఉంది లేకుంటే మన పారిశ్రామికాభివృద్ధికే దెబ్బతాగలదు అందువలన దేశభవిష్యత్తు నిర్ణేతలు రైతులే ఆహారోత్పత్తిని అధికం చేయడానికి వ్యక్తిగత స్థాయిలో వారికి సహాయం చేయాలి

వచ్చే రెండేండ్లలో ఆహారోత్పత్తి విషయంలో చెప్పుకోదగ్గ ఫలితాలు కలగగలవని అంచనా వేస్తూ' భారత రైతులపై నాకు విశ్వాసమున్నది కమ్యూనిటీ అభివృద్ధి పథకాల ద్వారా రైతుకు సహాయంచేస్తేనే దేశాలఎక్స్ఛేంజి పరిస్థితిగాని అంతర సహజ సంపదలుగాని ఎన్ని యిబ్బందులైనా పరిష్కరించబడుతాయి" అని నెహ్రూ అన్నారు

పన్నుల ప్రతిపాదనలను ప్రస్తావించి యింతకుముందు వాణిజ్యమండలి అధ్యక్షుడుచేసిన సూచనల్ని పరిశీలించగలమన్నారు 'దేశంలో పరిశ్రమల అభివృద్ధికి కృషిచేస్తున్న మీ అభిప్రాయానికి ప్రభుత్వమైనా తగు విలువనివ్వాలన్నారు ప్రభుత్వం మిమ్ము ప్రతిపక్షంగా పరిగణించదు ప్రజల జీవనస్థాయిని హెచ్చించాలనేదే మనందరి ఆశయం, అందులో భిన్నత్వం లేదు ఆ ఆశయ సాధనను గురించి అభిప్రాయ భేదాలుండవచ్చు అని నెహ్రూ అన్నారు

"అభిప్రాయ భేదాల్ని నేను ఆహ్వానిస్తాను ముఖ్య సమస్యలపై కూడ భేదాభిప్రాయాల్ని మన్నిస్తాను అయినా సమష్టిగా పనిచేయడానికి ఏదో ఒప్పందం అవసరం

ఈ ఆశయం దేశసంపదను పెంపొందించడానికేగాక, దానిని సమానంగా పంపిణీ చేయడానికికూడ ఉద్దేశిస్తుంది ఉత్పత్తి పెరగకుంటే దీన్ని సాధించలేము,జనాభా పెరిగిపోతూనే ఉన్నది ఒకవ్యక్తిగల బాటా తరిగి పోతున్నది అందువలన మనం చేయవలసింది ఉత్పత్తిని హెచ్చించడం ఆ హెచ్చింపు అదే జీవనస్థాయిని పరిపోషిస్తూ జనాభా పెరుగుదలకు తగినట్లుగా ఉండేటట్లు చేయడమని నెహ్రూ అన్నారు

కవితాగానము

శ్రీ నూకల సత్యనారాయణ శాస్త్రిగారిచే

హైద్రాబాద్, మార్చి 10

ముస్లైదు పురా హైస్కూలులో విద్యార్థి సంఘ యాజమాన్యమున ప్రధానోపాధ్యాయులవారి అధ్యక్షతలో ఇటీవల శ్రీ శాస్త్రిగారు కవితాగానం చేశారు

శ్రీ ప్రధానోపాధ్యాయులవారు శ్రీ శాస్త్రిగారిని విద్యార్థులకు పరిచయముచేసి శ్రీ శాస్త్రిగారు వేదశాస్త్ర సాహిత్యములందును, మహారాష్ట్రభాషయందును నిష్ణాతులు 20 సంవత్సరములు వివేక వర్ధినీ ఎక్స్టెన్షియరు హైస్కూలులో ఉపాధ్యాయులుగా నుండి ప్రస్తుతము మదరసే, అయిజా పాఠశాలలో తెలుగు పండితులుగా నున్నారు విద్యాలోచనమున మంచి అనుభవము కలిగి విద్యార్థుల మానసిక తత్వములను గుర్తెరిగిన వారనియు వారు మృదు మధుర శైలిలో దృష్టాంత సమేతముగా సులభ శైలిలో రచించిన (తెలుగు సామెతలు, అను గ్రంథమునుండి కావ్యగాన మొనర్తురనియు దానికి భాషయందుగల స్థానము సమున్నతమైనదని వచించి శ్రీ శాస్త్రిగారిని ఉపన్యసింప కోరిరి

అంతట శ్రీ శాస్త్రిగారు ఆంధ్ర భాషయొక్కయు ఆంధ్ర జాతియొక్కయు ఉత్పత్తి మొదలు నేటివరకు మనపూర్వుల అనుభవము లే సామెతలుగా మారినవి దానిలో నిమిడియున్న సత్యము అనుభవ సిద్ధమైనది పరివర్తన రహితమైనది వీనిని సంస్కృతములో సుభాషితములు, ఆర్యోక్తులు 'సామ్యతలు"యనియు వచింతురు ఆ సామ్యతయే 'సామెత" యైనది సమానమైన భావసామ్యముండుటచే దీనికి సామెతయను నామము సార్థకమైనది దీనికి భాషయందు ఉన్నత స్థానముకలదు ఇది లేనిభాష నిర్జీవము భాషకు అలంకారము కొద్ది అక్షరములలో గొప్ప అనుభవము లిమిడియుండును

ఇది ఏయారగుటలో ఆది ప్రాంతగాని అంత్యప్రాంతగాని యతి నియమముగాని పాటింపబడు చుండును ఉదేడులఖాధికారి రేపుతిజాధికారి 'ఎంతచెట్టుకంతగాలి చెరపకురా చెడేవు' ఏకక్రియా ద్వ్యర్థకరీబఖూప' "ఏక్ పంథ్ దోకాజ్' టు బర్డ్స్ ఇన్ వన్ షాట్ టుడేఈక్ కింగ్-టుమారో నిథింగ్" మొదలగునవి

పిమ్మట శ్రీ శాస్త్రిగారు సుజన పద్ధతి దుర్జనపద్ధతి, తెలుగు సామెతల నుండి 40 పద్యములను పఠించి అర్థమును వివరించి 1 గంటవరకు నుపన్యసించిరి బాలురు ప్రశాంతముగా అర్థగ్రహణమును చేయుచు కావ్య రసాస్వాదనమును గావించిరి

4 లక్షల విలువైన బంగారం దొంగరవాణా

ఢిల్లీ విమానాశ్రయంలో పట్టుబడినట్లు మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 10

ఫిబ్రవరి 21 వ తేదీ రాత్రి ఇద్దరు విదేశీయులనుండి కస్టమ్స్ ఉద్యోగులు రు 8,77 000విలువైన దొంగరవాణా బంగారాన్ని పట్టుకొన్నారని ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ బి ఆర్ భగత్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెల్లడించారు

ఆ విదేశీయులు ముగ్గురు మద్రాసు వారి పేర్లు చెప్పగా అందు ఇద్దరిని అరెస్టు చేయడం జరిగిందని మంత్రి అన్నారు మొత్తం జనవరి నెలలో దేశంలో 5074తులాలదొంగ రవాణా బంగారం పట్టుబడిందన్నారు పాకిస్తాన్ చైనా, బ్రిటన్ పోర్చుగల్ మున్నగు దేశాలకు చెందిన 19 గురు విదేశీయులపై ఈ విషయమై తగు చర్యలు గైకొనబడినవి

లలితకళా సమితి ప్రారంభోత్సవం

హైద్రాబాద్, మార్చి 10

ముఖ్యమంత్రి ఎన్ సంజీవరెడ్డి లలితకళా సమితికి నారాయణగూడా వై ఎం సి ఎ హాలులో 14వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు కుటీర చిన్నతరహా పరిశ్రమల మంత్రి అనగాని భగవంతరావు అధ్యక్షత వహిస్తారు ఈ సందర్భంలో పెండ్లి శిక్షణనే భమిటిపాటి కామేశ్వరరావుగారు వ్రాసినప్రబంధం ప్రదర్శింపబడుతుంది

ఇందోర్‌లోని మిల్లుల పరిస్థితి

త్వరలోనే మూసివేయవలసి రాగలదని సంఘ కార్యదర్శివివరణ

ఇందోర్, మార్చి 10

ఎగ్జైజు పన్నని, ఆదాయపుపన్నని అన్తి పన్నని, ఇంకా పలురాష్ట్రీయమరియు స్థానిక పన్నులని తలకు మించి వేయబడుతున్న భారంవల్ల ఇందోర్‌లోని టెక్స్‌టైల్ మిల్లులు మూసివేయబడవలసిన పరిస్థితి ఏర్పడుచున్నదని మధ్యప్రదేశ్ మిల్లు యజమానుల సంఘ కార్యదర్శి జి ఎస్ జీలానీ తెలిపారు

ఒక పత్రికా ప్రకటనలో వీరు పైపన్నులు మాత్రమే కాక నిర్బంధడిపాజిటుస్కీము, పన్నుగు విధానాలు గూడాఉత్పత్తి వ్యయాన్ని పెంచివేస్తున్నవని సూచించారు

ఇందోర్ మిల్లులందు కార్మికులు మిగులుగా ఉండటాన్ని ప్రస్తావిస్తూ వెయ్యి కదురుళ్ళకు 15 గురు చొప్పున అదనంగా కార్మికులున్నారని ఇతర కేంద్రాల పరిస్థితి ఇలా లేదని వివరించారు

భారతదేశాన్ని వ్యవసాయాభివృద్ధి

ముఖ్యమైనదని ఎకేఫ్‌లో భారతప్రతినిధి శ్రీ షా వివరణ

కొలాంపూర్, మార్చి 10

ఇక్కడ జరుగుతున్న ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘ ప్రారంభ సమావేశంలో ఇతోధికంగా వ్యవసాయాభివృద్ధి వివిధ ఆసియా ప్రాంతాల మధ్య మరింత హెచ్చుగా వ్యాపారం అవసరమని నొక్కి వక్కాణించటం జరిగింది

ప్రపంచంలో ఆర్థిక మాంద్యం పర్యవసానే అవకాశం ఉన్నదనీ అభివృద్ధి కృషిచేస్తున్న దేశాలు వివిధ ఆసియా ప్రాంతాలమధ్య ఇతోధికంగా వ్యాపారాభివృద్ధి ద్వారా ఎదుర్కొన వచ్చునని జపాను మరింత హెచ్చుగా వ్యవసాయాభివృద్ధి కృషిద్వారా ఎదుర్కొనవచ్చునని భారతదేశం వక్కాణించినది

జపాన్ తన ఆర్థికాభివృద్ధి దాని పొరుగు దేశాల ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలమీద ఆధారపడి ఉన్నదన్నది దిగుమతి పరిమితులను తిరిగి నిర్ణయించాలని సూచించింది.

ఇండియా పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా తమ ప్రసంగంలో పారిశ్రామికాభివృద్ధి ముఖ్యమైనదేనని దాని అభివృద్ధిగతి అమితంగా తగ్గించటానికి వీలులేదనీ అయితే పారిశ్రామికాభివృద్ధి వ్యవసాయ ఉత్పత్తి మీద ఆధారపడి ఉంటుందనేది కూడా కాదనటానికి వీలులేని విషయమని అన్నారు

వ్యవసాయ ఉత్పత్తుల విషయం రెండో స్థానంలోకి నెట్టివేయటం వంటి పనిచేయరాదనేది ఆసియా ప్రాంతంలోని మేము జ్ఞాపకం పెట్టుకోవలసిన పాఠం" అని శ్రీ షా అన్నారు

భారతదేశం ద్వితీయ ప్రణాళికలో పరిశ్రమల అభివృద్ధికి హెచ్చు ప్రాధాన్యం ఇచ్చినప్పటికీ 'మొత్తం ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధి యొక్క ప్రాముఖ్యాన్ని మేము నిర్లక్ష్యం చేయటంలేదు" అన్నారు భారత పరిశ్రమల మంత్రి

సమితి ఆర్థిక, సాంఘిక వ్యవహారాలు చూచే అండర్ సెక్రెటరీ శ్రీ ఫిలిప్ డీసీల్వుకూడా ఆసియాలో వ్యవసాయాభివృద్ధి ప్రాముఖ్యాన్ని వక్కాణించి చెప్పారు

"అభివృద్ధి లోపించి ఉన్న దేశాలు తమ ఆర్థికాభివృద్ధి గతిని త్వరిత పరచటంలో అవరోధంగా ఉన్న దేశీయ, అంతర్జాతీయ సమస్యలకు వ్యవసాయం కీలకంవంటిది' అని ఆయన అన్నారు

హెచ్చుతున్న కాలదులతో, పెర్గుతున్న జనాభా అవసరాలు తీర్చటానికిగాను ఈదేశాలకు హెచ్చుగా ఆహారం అవసరమన్నారు

జోర్హట్‌లో పారిశ్రామిక రీసెర్చి ప్రయోగశాల

జోర్హట్, మార్చి 10

భారత ప్రభుత్వ సాంకేతిక విద్యా కార్యదర్శి మరియు శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనల డైరెక్టర్ అగు ప్రొఫెసర్ ఎమ్ ఎస్ థాకర్ ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు వీరుఇక్కడ ప్రాంతీయ పారిశ్రామిక పరిశోధన ప్రయోగశాల స్థాపననుగూర్చి చర్చిస్తారు ఇంజనీరింగ్ కాలేజి మరియు ఈ లేబొరేటరీ స్థాపనకై నాల్గువందల ఎకరాల స్థలం కావాలని వీరి అభిప్రాయమై ఉన్నది

ఆయుర్వేదవైద్యసంస్థలు: ప్రభుత్వప్రోత్సాహం

ముఖ్య మంత్రి డా॥ యన్ సంజీవరెడ్డి హామీ

విజయవాడ మార్చి 10

"రాష్ట్రంలో ప్రజల అవసరాలకు తగినంతమంది వైద్యులు దొరకడం లేదు ఈకొరతవల్ల యేర్పడినయిబ్బందిని నివారించేందుకు ఆయుర్వేద విద్యాసంస్థలు చాలా సహాయం చేయవచ్చును" అని ముఖ్యమంత్రి డాక్టర్ సంజీవరెడ్డి ఇటీవల ఇక్కడ శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేదకళాశాలసంస్కృత పాఠశాలల 85 వ వార్షికోత్సవాన్ని, ఈకళాశాల పట్టభద్రుల 11వ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ చెప్పారు

"నేడు ప్రభుత్వంక్రింద 1200మంది డాక్టర్లు ఉన్నారు వీరంతా అల్లోపతి వారే వారు ఎక్కువగా పట్టణాలలోనే వున్నారు వల్లెప్రజలకుఅల్లోపతి విధానం తగినంతసహాయము చేయలేకపోతున్నది' మన రాష్ట్రి ఉద్భవించి మూడుళోల్ల ముప్పది లక్షలు వారికి 1200 మంది డాక్టర్లు ఏమిసరిపోతారు? వేలాదివైద్యులు కావాలి ప్రభుత్వం యిటీవల డాక్టర్లకొరకు ప్రకటన చేసింది కాని 75మందికన్నా ఎక్కువ అభ్యర్థులురాలేదు ఇతర రాష్ట్రాలవారు 15 మంది దరఖాస్తు చేశారు వారు వయస్సు ఎక్కువగా వున్నవారైనానేమి వారిని ఉద్యోగంలోకి తీసుకోవాలని ప్రభుత్వం సంకల్పించింది ఇట్టిస్థితిలో రాష్ట్రంలో వైద్యుల కొరతను తీర్చేందుకు ఆయుర్వేద విద్యాసంస్థలు సహాయం చేయవచ్చును మీ కళాశాలలో యీసంవత్సరం 50మంది విద్యార్థులు ఆయుర్వేదం అభ్యసిస్తున్నారని విని సంతోషిస్తున్నాను ఆయుర్వేదానికి ప్రభుత్వ అభిమానం కలదనీ మీకు తగిన ప్రోత్సాహము యివ్వగలదనీ చెప్పడానికే నేను ప్రత్యేకంగా నేడు యిక్కడికి వచ్చినాను

హైదరాబాదులో ఒక కళాశాల వున్నది దానిని ప్రభుత్వం నిర్వహిస్తున్నది దాని మీ కళాశాల దానికంటే యెంతో ముందుగా ప్రారంభింపబడి కేవలం వ్యక్తుల అభిమానముతోనే 85 సంవత్సరాలుగా కృషి చేస్తున్నందుకు మీపాలకవర్గాన్ని అభినందిస్తున్నాను"

. ఆయుర్వేదాన్ని ఉద్ధరించవలసింది ప్రజలేనని చెపుతూ ప్రభుత్వం చేయగలిగినదల్లా యింకా నాలుగు ఆయుర్వేద ఆసుపత్రులు తెరవవచ్చును ఆయుర్వేద కళాశాలలను గుర్తించవచ్చును అంతకంటే ప్రభుత్వం యేమీ చేయలేదు పూర్వం ఆయుర్వేదానికి ప్రభుత్వ ఆదరణ వుండేది బ్రిటిషు హయాంలో ఆస్థానాన్ని అల్లోపతిఆక్రమించుకుంది పరాయి నాగరికతా వ్యామోహం వల్లకూడా ప్రజలలో ఆయుర్వేదాభిమానం తగ్గిపోయింది ఆయుర్వేదానికి అనాదరణ జరుగుచున్నది అసాధ్యమైనరోగాలు ఆయుర్వేదంవల్ల కుదర్చవచ్చును ఇప్పటి ప్రజాస్వామ్యంలో ప్రజలు తమలోకిక ప్రవేశం యేవైద్య విధానాన్నైనా అనుసరించవచ్చు ప్రభుత్వం యేవిధానాన్ని కూడా బలవంతంగా ప్రజలమీద రుద్దేదిలేదు నేడు ప్రజలేరాజులు ఆయుర్వేదాన్ని పునరుద్ధరించవలసింది కూడా ప్రజలే. కనుక ఆయుర్వేదాన్ని ప్రజల స్థితియింకా వ్యామోహంలోకి తీసుకొనిపోవాలి ప్రజలకునమ్మకంకలిగించాలి అందుకుగాను ఆయుర్వేదంలో పరిశోధన అభివృద్ధి కావాలి ఆయుర్వేద ఔషధాల గుణం వృద్ధిచేయడానికి మార్గాలు కనిపెట్టాలి ఈ కళాశాల విద్యార్థులు, యితర ఆయుర్వేద వైద్యులూ, యింకా శక్తిమంతంగా పనిచేయాలి అని ఉద్బోధించారు.

ఉభయ వియత్ నామ్‌ల ఏకీకరణ

యు. ఎస్. అడ్డంకిగా ఉన్నదని పెకింగ్ ప్రభుత్వ విమర్శ

పెకింగ్, మార్చి 10

వియత్‌నామ్ ఏకీకరణకు యునైటెడ్ స్టేట్సు అడ్డంకిగాఉన్నదని చైనా ప్రభుత్వం విమర్శించినది ఉభయ వియత్‌నామ్‌ల ఏకీకరణకై ఉత్తర దక్షిణ వియత్‌నామ్‌ల ప్రతినిధుల సమావేశం జరుగాలన్న ఉత్తరవియత్‌నామ్ ప్రభుత్వ ప్రతిపాదనను బలపరచినది

జెనీవా ఒప్పందానికి విరుద్ధంగా యునైటెడ్ స్టేట్సు దక్షిణ వియత్‌నామ్‌ను తన పాలిత రాజ్యంగా చేసుకొన్నదని యు ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంఉభయ వియత్‌నామ్‌ల శాంతియుతవిలీనీకరణకు భంగకరంగా ఉన్నదని నవచైనా వార్తాసంస్థ పెకింగ్ ప్రభుత్వం బ్రాడ్‌కాస్టు చేసిన ప్రకటనను పేర్కొన్నది

దేవనాగరి లిపిలో హిందీ

దేశ అధికారభాషగా చేయాలని హైద్రాబాద్ ప్రజాభిప్రాయ కౌన్సిల్

హైద్రాబాద్ మార్చి 10

హైద్రాబాద్ కౌన్సిల్ ఆఫ్ పబ్లిక్ ఒపీనియన్ ఏర్పాటు చేసిన సదస్సులో దేవనాగరి లిపిలో హిందీని దేశ అధికారభాషగా చేయాలని కోరబడినది త్వరలోనే ఆంధ్ర ప్రదేశ్ అధికారభాషగా తెలుగును చేయాలని ఈకన్వెన్షన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినది ఆంధ్ర ప్రదేశ

యో

బా ద్

పారం, మార్చి 12

4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ) 7-00 తె-వా, 7-15 జూ లూ రి అరుంధతి (విజయవాడనుండి రిలే) 7-45 క-వా 8-00అం-వా, 8-15 హిం-వా, 8-30 కర్ణాటక సంగీతపాఠం 8-45 లలిత గాత్ర సంగీతం (భ) 9-00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 ఘజల్, కవ్వాలి (భ) 12-50 మ-వా, 1-00 కన్నడ మున కార్యక్రమము 1-30 లయవిన్యాసం 1-50 తె-వా 2-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7-00 తె-వా, 7-15 గ్రామసీమ 7-30అమెరికాలో హిందూమిషనరీలు ప్రసంగము (మద్రాసునుండి రిలే) 7-40 విరామ సంగీతం 7-45 ఫీల్ కే మైదాన్ మేం సమీక్ష (ఉర్దూ) 7-55 విరామ సంగీతం(భ) 8-00 నాతీపూజ నాటిక వంగమాతృక టాగూర్ అను వాదం కృష్ణశాస్త్రి 8-30 ఢిల్లీనుండి రిలే, 8-50 లలిత గాత్రసంగీతం (భ), 9-00 అం-వా, 9-15 ఉ-వా 9-30 టి వి సుబ్రహ్మణ్యశాస్త్రి 10-00 (బొంబాయినుండి రిలే) 11-30ప్రసార సమాప్తి

విజయవాడ

857 1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రోదయం (ఎ భ) 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తి రంజని (ఎ భ) 7-00 తె-వా 7-15 జూలూరి అరుంధతి 7 45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి

మ॥ 1-30 శాస్త్రీయ సంగీత్ (భ), 1-30 సుగమ్ సంగీత్ (భ) 1-40 హిం వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-0 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 అమెరికాలో హిందూ మిషనరీలు ప్రసంగము (మద్రాస్‌నుండి రిలే) 7-40 ఫిల్మ్‌గీతాలు (భ), 8-00 నాతీ పూజ నాటిక (హైదరాబాద్‌నుండి రిలే) 8-30 ఢిల్లీనుండి రిలే 8-50 లయ సంగీత్ (భ) 9-00 అం-వా 9-15 జూలూరి అరుంధతి 10-00 తె లక్ష్మీనారాయణ శాస్త్రి వయొలిన్ 10-30 వాతావరణ సూచన

వెనుకబడిన వారిపై వృత్తిపన్ను

తొలగించాల్సినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 10

గుంటూరుజిల్లా వెనుకబడినజాతుల సంఘాధ్యక్షుడు షేక్ హస్సన్ సాహెబ్ ఈ దిగువ ప్రకటన చేయుచున్నాడు

మా జిల్లాలోనున్న అన్ని మునిసిపాలిటీలయందు తడికలు తయారు చేయు మహేంద్రులకు కుండలు తయారుచేయు కుమారులకు, యిస్త్రీ పాపులుగల రజకులకు వారశాలలు గల నాయీ బ్రాహ్మణులకు మునిసిపల్ కమిటీవారు వృత్తిపన్ను విధించుటయేగాక గవర్నమెంటు వారి వద్ద నుండి పన్ను వెళ్లించి లైసెన్సులుపొందవలసియున్నది పైనాలుగు తరగతుల వారు వెనుకబడిన జాతులకు చెందియున్నారు వీరురాత్రింబవళ్ళుకష్టించినను జీవనభృతికి చాలక చాలీచాలని ఆదాయముతో అష్టకష్టాల నుభవిస్తూంటే వారిపై ఈ వృత్తిపన్ను లైసెన్సుపన్ను విధించేసరికి వారి జీవనమునకిది గొడ్డలిపెట్టుగా యున్నది వారి జీవనమున కవసరమైన యీ చాలుగు వృత్తులుకూడా చుట్టుప్రక్కల వారికే విధమైన అభ్యంతరము కలిగించేవి గావు. వారు ఆ వృత్తినిచేయుట కేవలము తమ జీవితయాత్రను సాగించుటకే వారికి ఆదనపు ఆదాయమే లభించదు

వెనుకబడిన జాతులకు తగినన్ని సౌకర్యములను కల్పించి వారిని ఆర్థిక సాంఘిక రాజకీయములందు అభివృద్ధి చెందిన తరగతుల వారి స్థాయికి తీసికొనివచ్చుట ప్రభుత్వంవారికర్తవ్యము ధర్మమునూ అయియున్నది

ఈ విధమయిన పన్నులు మా జిల్లాలోనే గాక ఆంధ్రప్రదేశ్‌లోనున్న అన్ని మునిసిపాలిటీలయందును ఉన్నట్లుగా తెలియుచున్నది

అందువలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు పై విషయమును సౌకర్యముగా విచారించి వారిపైనున్న ఆ రెండు పన్నులను తొలగించుటకు ఉత్తరువులు జారీచేయవలసినదిగా కోరుచున్నాను

అగ్నిప్రమాదంలో 40 బట్టల దుకాణాలు దగ్ధం

కలకత్తా, మార్చి 10

కేదార్‌పూర్‌లో నిన్న మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో నలుబది వస్త్రదుకాణాలు అగ్నికి ఆహుతి అయినవి ఒక గంట సేపునాలుగుఫైర్ ఇంజన్లు పనిచేస్తే కాని మంటలు ఆరలేదు

జనరల్ ఎన్నికల సమీక్ష

పరిగణనను నిలబెట్టుకొన్న రాజకీయ పక్షాలు

దేశంలోని రాజకీయ పక్షాలు ఎన్నికల గుర్తులను నిలబెట్టుకోడానికి లేక ఎన్నికల గుర్తుల కేటాయింపుకు పరిగణనపొందడానికి మొత్తం పోలయిన ఓట్లలో కనీసం నూటికి 3 వంతుల ఆ పక్షాలకు రావలసి వున్నది ఎన్నికల కమిషను యీ కనీసపు గడువును పెంచడానికి ముందు ఆ రాజకీయ పక్షాలు తమ స్థాయిని పటిష్ఠం చేసుకోడానికి కొంత వ్యవధి యివ్వగలదు

ఈ షరతు మేరకు నాలుగు అఖిల భారత రాజకీయ పక్షాలు-కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు కమ్యూనిస్టు, జనసంఘ్ జాతీయ పక్షాలుగా తమ పరిగణనను నిలబెట్టుకొన్నాయి

రెండవ జనరలు ఎన్నికలలో కాంగ్రెసుకు నూటికి 47 74 ఓట్లు (మొదటి జనరలు ఎన్నికలలో నూటికి 45 వంతులు) ప్రజాసోషలిస్టు పార్టీకి నూటికి 8 92 వంతులు (మొదటి జనరలు ఎన్నికలలో నూటికి 10 6 వంతులు) కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీకి నూటికి 5 8 వంతులు కమ్యూనిస్టు పార్టీకి నూటికి 8 42వంతులు (క్రిందటి సారి నూటికి8 9వంతులు) జనసంఘ్‌కు నూటికి 4 6 వంతులు (క్రిందటి సారి నూటికి 3 1 వంతులు)

అఖిలభారత సోషలిస్టు పార్టీ అఖిల భారత హిందూ మహాసభ అఖిల భారతపక్షాలుగా పరిగణననుకోరాయి అయితే లోక్‌సభకు జరిగినఎన్నికలలో తొలి రెండు పక్షాలకు మొత్తం పోలయిన ఓట్లలో నూటికి 3 వంతులు రానందున అఖిలభారత పక్షాలుగా పరిగణన పొందడానికి వీలులేదు అయితే కొన్ని చోట్ల ఆ పక్షాలకు కనీస ఓట్లు వచ్చినందున అఖిలభారత సోషలిస్టుపార్టీకి ఉత్తరప్రదేశ్‌లోను మణిపూర్‌లోను, అఖిల భారత హిందూ మహాసభకు ఢిల్లీలోను రాష్ట్ర ప్రతిపత్తి లభించాయి

యూనియను ప్రాంతాలైన ఢిల్లీ హిమాచల్ ప్రదేశ్, మణిపూర్ త్రిపురాలకు శాసన సభలు లేనందున లోక్‌సభకు క్రిందటిసారి జరిగిన జనరలు ఎన్నికలలో ఆయాప్రాంతాలలో పోలయిన ఓట్లమేరకు వాటిని రాష్ట్ర పార్టీలుగా ఎన్నికల కమిషను గుర్తించింది

రాష్ట్రాలలో గుర్తించబడిన పక్షాలు

ఆంధ్రప్రదేశ్ మినహాగా యితర రాష్ట్రాలలో ఉన్న, 10 రాష్ట్ర పార్టీలలో పరిగణనను నిలబెట్టుకొన్న పార్టీలపేర్లు ఈ క్రింద యివ్వబడ్డాయి బీహారులోనిఝార్ ఖండ్ పార్టీ ఫోటానాగపూర్, సంతాల్ పరగణాల జనతాపార్టీ బొంబాయిలోనిపెజంట్స్ అండ్ వర్కర్సు పార్టీ అఖిల భారత షెడ్యూల్డు తరగతుల ఫెడరేషను మధ్యప్రదేశ్‌లో అఖిలభారతహిందూ మహాసభ ఒరిస్సాలో అఖిల భారత గణతంత్ర పరిషత్తు, పంజాబులోని అఖిలభారత షెడ్యూల్డు తరగతుల ఫెడరేషను రాజస్థాన్‌లో అఖిల భారత రామరాజ్య పరిషత్తు పశ్చిమ బెంగాలులోని ఆలిండియా ఫార్వర్డు బ్లాకు (మార్క్సిస్టు) హిమాచల ప్రదేశ్‌లో అఖిలభారత షెడ్యూల్డు తరగతుల ఫెడరేషను

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు రాష్ట్రానికంతకూ జనరలు ఎన్నికలు జరగనందున, ప్రస్తుతం వున్న రాజకీయ పక్షాలకు యికముందుకూడ పరిగణనవుండగలదు అవి ఇవి- పీపుల్సు డెమొక్రాటిక్ ఫ్రంటు, పెజంట్సు అండ్ వర్కర్సు పార్టీ అఖిలభారత షెడ్యూల్డు తరగతుల ఫెడరేషను ప్రజాపార్టీ

రాష్ట్ర పార్టీలకు వచ్చిన ఓట్లు

పరిగణన పొందిన ప్రస్తుత రాష్ట్ర పార్టీల అభ్యర్థులకు 1957వ సంవత్సరపు జనరలు ఎన్నికలలో వచ్చిన ఓట్ల యొక్క వాతం యీ క్రింద యివ్వబడింది

బీహారు - ఝార్ ఖండ్ పార్టీ 6 70 ఫోటానాగపూర్ సంతాల్ పరగణాల జనతాపార్టీ 6 15

బొంబాయి - పెజంట్సు అండ్ వర్కర్సు పార్టీ 6 67 అఖిల భారత షెడ్యూల్డు తరగతుల ఫెడరేషను అఖిల భారత హిందూ మహాసభ 0 85 అఖిల భారత రామరాజ్య పరిషత్తు-

కేరళ - రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ 1 58

మధ్యప్రదేశ్ - అఖిల భారత హిందూ మహాసభ 4 95 అఖిల భారత రామరాజ్యపరిషత్తు 2 10 అఖిలభారత షెడ్యూల్డుతరగతుల ఫెడరేషన్ 0 66

మైసూరు -అఖిల భారతషెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ 1 25 పెజంట్సు అండ్ వర్కర్సు పార్టీ 0 55

ఒరిస్సా - అఖిలభారత గణతంత్ర పరిషత్తు 27 04

పంజాబు - అఖిల షెడ్యూల్డు తరగతుల ఫెడరేషను 4 99

రాజస్థాన్ - అఖిల భారత రామరాజ్య పరిషత్తు 0 28

ఉత్తరప్రదేశ్ - అఖిల భారత రామరాజ్య పరిషత్తు 0 36

పశ్చిమ బెంగాల్ - అఖిల భారత ఫార్వర్డుబ్లాకు మార్క్సిస్టు 8 91 అఖిల హిందూమహాసభ 1 89

ఢిల్లీ -అఖిల షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్

హిమాచల ప్రదేశ్ - అఖిల షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ 8 57

పోలయిన ఓట్లలో నూటికి మూడు వంతులు రాక పరిగణను పోగొట్టుకున్న పక్షాలు బొంబాయిలోని అఖిల హిందూమహాసభ అఖిల రామరాజ్య పరిషత్తు కేరళలోనిరివల్యూషనరీ సోషలిస్టుపార్టీ మధ్యప్రదేశ్‌లో అఖిల రామరాజ్య పరిషత్తు అఖిల షెడ్యూల్డు తరగతుల ఫెడరేషను మైసూరులో అఖిల షెడ్యూల్డు తరగతుల ఫెడరేషను పెజంట్స్ అండ్ వర్కర్స్‌పార్టీ ఉత్తర ప్రదేశ్‌లో అఖిల రామరాజ్య పరిషత్తు పశ్చిమ బెంగాలులో అఖిల హిందూ మహాసభ ఢిల్లీలో అఖిల షెడ్యూల్డు తరగతుల ఫెడరేషను, త్రిపురాలోని గణతంత్ర సంఘం

రెండవ జనరల్ ఎన్నికలలో క్రొత్తగా పరిగణన పొందిన పార్టీలకు పోలయిన ఓట్లయొక్క వాతం -

బొంబాయి - మహా గుజరాత్ జనతాపార్టీ 9 17 వాతం

కేరళ - ఇండియన్ యూనియను ముస్లింలీగు 5 01 వాతం

మద్రాసు - ద్రవిడ మున్నేట్ర కజగము 10 56 వాతం

ఉత్తరప్రదేశ్ - ఆలిండియా సోషలిస్టుపార్టీ 6 94 వాతం

ఢిల్లీ - అఖిల హిందూ మహాసభ 6 39 వాతం

హిమాచలప్రదేశ్ - యునైటెడు ఇండిపెండెంటు ఫ్రంటు 13 86 వాతం

మణిపూర్ అఖిల సోషలిస్టుపార్టీ 11 08 వాతం

పరిగణనకు ప్రాతిపదిక

పార్టీల పరిగణనకు పోలైన ఓట్ల పరిశీలన విషయంలో డిపాజిట్లు పోగొట్టుకున్న అభ్యర్థులకు వచ్చిన ఓట్లు లెక్కలోకి తీసుకోలేదు ఎందు వల్ల నంటే ఆ అభ్యర్థులకు తమ నియోజక వర్గాలలో మొత్తం పోలయిన ఓట్లలో ఆరవ వంతు రాలేదు

రెండవ జనరలు ఎన్నికల సమయంలో కొన్ని చిన్న రాజకీయ పక్షాలు ఓట్లు బలంలేదని తెలిసి కూడ అభ్యర్థులను నిలబెట్టాయి పరిగణన పొందడానికి అవసరమైన నూటికి మూడు వంతులు మొత్తాన్ని సంపాదించడానికి మాత్రం యీ అభ్యర్థులను నిలబెట్టడం జరిగింది అందువల్ల యీ వైఖరిని అరికట్టడానికి పై చర్య తీసుకోబడింది కొన్ని నియోజక వర్గాలలో అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా వుండడంవల్ల ఓటర్లకు అయోమయ పరిస్థితి ఏర్పడింది

రెండవ జనరలుఎన్నికలకు పూర్వం నాలుగు అఖిలభారత పక్షాలను, 12 రాష్ట్రపక్షాలను ఎన్నికల గుర్తుల కేటాయింపుకు ఎన్నికలసంఘంగుర్తించింది ఒక రాజకీయపక్షం నిలబెట్టిన అభ్యర్థికి జనరలు ఎన్నికలలో మొత్తం పోలైన చెల్లే ఓట్లలో కనీసం నూటికి 3 వంతులయినా రావాలన్ననిబంధనపెట్టుట చేయబడింది అఖిలభారత పక్షంగా పరిగణించడానికి లోక్‌సభకు జరిగిన క్రిందటి ఎన్నికలలో పోలైన ఓట్లు లెక్కలోకి తీసుకోబడ్డాయి రాష్ట్ర పార్టీ విషయంలో రాష్ట్రశాసనసభకు జరిగిన క్రిందటి జనరలు ఎన్నికలలో పోలైన ఓట్లు లెక్కలోకి తీసుకోబడ్డాయి

విదేశాలలో భారత సైనికులు

కొరియాలో వారిపై ఖర్చు రు 4 లక్షలు

న్యూఢిల్లీ మార్చి 10

కొరియాలో భారతసైన్యం సంఖ్య ఉపసంహరించుకోబడినాక డో-సైనాలో 722 గురు ఆఫీసరు సైనికులు యింకా ఉన్నారని ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీ ఖాన్ నేడు లోక్‌సభలో శ్రీ భక్తదర్శన్ ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు వారు ఎప్పుడు స్వదేశానికి తిరిగి వస్తారో యిప్పుడే చెప్పలేమన్నారు

ఆ సైన్యం తనపనిని చాల వరకు పూర్తిచేసిందనీ, యింకామిగిలిపోయిన కొద్దిపాటి పనిని పూర్తిచేస్తున్నదనీ ఆయనన్నారు

కొరియాలో భారత ప్రభుత్వం మొత్తం రు 124 8 లక్షల్ని ఖర్చు చేసిందని ఆయనన్నారు అందు రు 65 19 సమితినుండీ సైనా అధికారులనుండీ రావలసినది దీనిలో రు 59 69 లక్షలు యిప్పటికే వచ్చింది

విదేశాలకు పంపబడిన భారత సైనికుల వేతనాలు, అలవెన్సులను భారత ప్రభుత్వమే భరిస్తుందని రక్షణ మంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ ఉపప్రశ్నలకు జవాబిస్తూ అన్నారు

మెట్రిక్ తూనికలు, కొలతలు అమలు



ఈనాడు దేశమంతటికి వర్తించే ఒకే విధమైన తూకాలు, కొలతల పద్ధతి మనకు లేదు. వివిధ ప్రాంతాలలో సుమారుగా 143 వివిధ పద్ధతులు అమలులో వున్నాయి. ఇన్ని పద్ధతులు వుండడం వలన, తూకాలలో ఎన్నో తకరారులు జరుగుతున్నాయి ఇలాగు కాక, మెట్రిక్ తూనికలు, కొలతల పద్ధతి దేశమంతటిలోనూ అమలులోనికి వస్తే, దశాంశ పద్ధతి మారకం దృష్ట్యా, మనకు లెక్కలు కట్టడం బహు తేలిక అవుతుంది, అన్ని విధాలా సౌకర్యంగా వుంటుంది తూనికలు, కొలతల ప్రమాణీకరణ చట్టం (1956) ప్రకారం మెట్రిక్ పద్ధతిలో మూల ప్రమాణాలు నిర్ణయింపబడ్డాయి ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది, అసౌకర్యమూ లేకుండా ఈ పద్ధతి క్రమంగా అమలుపరుస్తారు.

ఈ పద్ధతి ప్రవేశపెట్టబడిన ప్రాంతాలలోనూ, వ్యాపారాలలోనూ ఆ తరువాతకూడా పాత పద్ధతి తూనికలు, కొలతలు పరి మూడేళ్లపాటు వాడుకోనిస్తారు

1958 అక్టోబరునుండి మెట్రిక్ పద్ధతి తూనికలు- కొలతలు ప్రవేశపెడతారు

మెట్రిక్ తూనికలు తెలుసుకోండి

DA 57/240

తూకంలో మూల ప్రమాణం
కిలోగ్రాం = (3¾ శేర్లు—1 శేరు = 24 తులాలు)
లేక 2 పౌండ్ 3 ఔన్సులు

చిన్న ప్రమాణాలు
10 మిల్లిగ్రాములు = 1 సెంటిగ్రాము
10 సెంటిగ్రాములు = 1 డెసిగ్రాము
10 డెసిగ్రాములు = 1 గ్రాము
10 గ్రాములు = 1 డెకాగ్రాము
10 డెకాగ్రాములు = 1 హెక్టోగ్రాము
10 హెక్టోగ్రాములు = 1 కిలోగ్రాము

పెద్ద ప్రమాణాలు
100 కిలోగ్రాములు = 1 క్వింటల్
10 క్వింటల్సు లేక 1000 కిలోగ్రాములు = 1 మెట్రిక్ టన్ను

1

భారత ప్రభుత్వంవారిచే జారీచేయబడినది

అద్భుతమైన 8 వ వారము

విజయ గోపాల్ ప్రొడక్షన్స్

గంగా - గౌరీ - సంవాదమ్

(తెలుగు)

జానకి, కృష్ణకుమారి, నాగయ్య, సి హెచ్ నారాయణరావు

రహత్ & రీగల్
హైద్రాబాద్ ఖైరతాబాద్
రామాటాకీస్ (చౌదరి) వరంగల్
పూర్ణా రిలీజ్

(Cima)



1931 బజుంబానికి మరొక కొత్త వస్తువు—హెర్క్యులిస్ సైకిల్ ఆక బాలకృష్ణ పైముక అనేనుక చేరవచ్చు దూరాన మార్కెట్‌లో వున్న వస్తువులతో కార్యాలు వచ్చేవి తీసికొనివచ్చు పిల్లలను బళాసాగా సైకిల్ మీద త్రిప్పుతుంది.

నేడు బాలకృష్ణ పిల్లలు పెరిగి పెద్దవారై పెళ్లిళ్లు చేసుకొని అత్తవారిళ్లకు వెళ్లిపోయారు "అవి శ్వేతగతిని మాటిపోతున్న ప్రపంచంలో నమ్మకమైన పాత హెర్క్యులిస్ ఇంకా వాడగ్గానే వుంది—అని బాలకృష్ణ అంటాడు.

హెర్క్యులిస్ నిజానికి సైకిల్‌కంటె ఎక్కువైనది; అది జీవిత భాగస్వామి

హెర్క్యులిస్ యజమానిని అడగండి అది జీవితాంతం వుంటుందని ఆయన చెబుతాడు దాదాపు 50 సంవత్సరాలుగా మెలురకం సైకిళ్ల ఉత్పత్తిలో అనుభవం గడించినవారి పరిజ్ఞానంతో సునిశితమైన ఈ హెర్క్యులిస్ సైకిల్ ఇప్పుడు టి ఐ. సైకిల్స్‌వారి అత్యాధునాతనమైన ఫ్యాక్టరీలో తయారు చేయబడుతున్నది దాని అందం, మెత్తదనం, అతి తేలికగానే దానిని త్రొక్కడానికి వీలుండడం మీరు తప్పక మెచ్చుకుంటారు మీరు కొనగలిగినవాటిలో హెర్క్యులిస్ బహుమేత్తైనదే అయినా దాని ధర సరసమైనదే

మీ సైకిల్ మీకు పెట్టుబడి - హెర్క్యులిస్ మీరు ఖర్చు చేసే డబ్బుకు పూర్తివిలువనిచ్చే -

TIC 55 ఇండియాలో ఉత్పత్తిదారులు టి ఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మద్రాసు

విదేశీ దిగుమతుల తగ్గింపు

నిర్బంధాలు దేశవిస్తృత ప్రయోజనాల దృష్ట్యా వాంఛనీయమని ఎస్ కె పాటిల్

బొంబాయి మార్చి 10

అనవసరమైన దిగుమతుల తగ్గించడం వల్ల దేశపు ఆర్థిక స్థోమతను పెంచడమేకాక దేశీయ పరిశ్రమలు అభివృద్ధికి ప్రోత్సాహమిచ్చినట్లవుతుందని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి ఎస్ కె పాటిల్ సూచించారు జాకోబ్ సర్కిల్ లోని కళాకారియా ఆర్టికల్ ఫ్యాక్టరీ రజతోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ వీరు విదేశీ దిగుమతులపై ప్రభుత్వం పరిమితులను ఏర్పరచడాన్ని పలు వర్గాలు విమర్శిస్తుండటాన్ని ప్రస్తావించారు దేశ ప్రయోజనాల దృష్ట్యా ఇట్టి పరిమితులు అత్యంతావశ్యకమన్నారు

ప్రకటన

సికింద్రాబాద్‌లో మహంకాళి వీధి యందు నెం 2197 రు ఇంటి యందు నివసించుచున్న లేటు శ్రీ లెంగారి భార్యయైన నాళ్ల యిం తోట కమలమ్మ సికింద్రాబాద్ గోమహంకాళి వీధి యందు నెం 2119 (క్రొత్త నెం 4-4-90) రుగల ఇంటిని ఇందులోనే కాపురమున్న శ్రీ చందా వీరయ్యగారి కుమారుడు రాములు నుండి అత్తివైయుండు ఎటువంటి చిక్కులు లేకుండా కొనుటకు ఒక ఒడంబడిక చేసుకున్నారు గనుక ఎవరికైనను సదరు ఆస్తిపై ఎట్టిహక్కు లేక యజమానత్వము కలిగి యున్నయెడల, అట్టివారు ఈ క్రింద సంతకము చేసినవారికి వారి హక్కులను వివరించుతూ ఈ ప్రకటన వెలువడిన తేదీనుండి ఒక వారములోపల తెలుపవలెను లేనియెడల ఈ వ్యవహారము పూర్తి చేయబడును తదుపరి వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు

కె. వెంకటాచార్
బి ఏ యల్ యల్ బి,,
అడ్వొకేట్
రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

మొత్తం రాష్ట్రానికి హిందీవిద్యాధికారి

నియమించబడినట్లు అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో మంత్రి వెల్లడి

హైదరాబాద్ మార్చి 10

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గోపాల కృష్ణారెడ్డి గారల ప్రశ్నకు జవాబిస్తూ భద్రాచలంలోటు ప్రమాదంలో చనిపోయిన వారి 18 కుటుంబాలకు ప్రభుత్వం యింతవరకూరు 10 700 మంజూరి చేసినదన్నారు

స్టోర్సు పర్చేజి సంస్థ

తెలంగాణాలో నున్న స్టోర్సుపర్చేజి సంస్థను మొత్తంఆంధ్రప్రదేశ్ అంతకూ విస్తరింపజేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదని శ్రీ గోపాల కృష్ణారెడ్డి ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబు చెప్పారు- కేంద్రస్టోర్సుపర్చేజి శాఖకు ప్రత్యేకంగా ఒకడైరెక్టర్ నియమించబడినాడు

నెల్లూరులో ప్రమాదాలు

1957 జనవరినుండినెల్లూరుజిల్లాలో 63 లారీ ప్రమాదాలు 23 బస్ ప్రమాదాలు 20 మోటార్ కారు ప్రమాదాలు సంభవించినవని ముఖ్యమంత్రి శ్రీ కాశిరెడ్డికి చెప్పారు

వ్రాగాటూల్స్ ఫ్యాక్టరీ ఉత్పత్తి

ముఖ్యమంత్రి శ్రీ రామమూర్తి ప్రశ్నకు జవాబిస్తూ మానవారి అంచనా ప్రకారం 1957 లో ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీలో రు 48 లక్షల ఉత్పత్తి సాధించబడవలసి ఉన్నదని అన్నారు కాని 1957 లోరు 47 లక్షల ఉత్పత్తి జరిగి ఉండవచ్చు 1956 లోరు, 39 47 లక్షల ఉత్పత్తి సాధించబడింది ఉత్పత్తిని హెచ్చించడానికి కొన్ని నిర్ణీత వస్తువుల ఉత్పత్తి పైనే కేంద్రీకరించడం పైపనిని ఒప్పుకొనకపోవడం అదనపు పరికరాల్ని సంపాదించడం, ఉత్పత్తి పద్ధతుల్ని వెంపొందించడానికి సాంకేతిక సలహాలను యిప్పించడం, ముడిసరకుల్ని ఎక్కువగా నిల్వ చేయడానికి తగు నిధిని సమకూర్చడం అనే చర్యలు గైకొనబడినవి

పరిశ్రమలలో ప్రభుత్వ వాటాలు

ముఖ్యమంత్రి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్ల ప్రశ్నకు జవాబిస్తూ నిజాం చక్కెర ఫ్యాక్టరీ (బోధన్), ప్రాగాటూల్స్ కార్పొరేషన్ లిమిటెడ్, సింగరేణి కాలరీల కంపెనీ లిమిటెడ్, హైదరాబాద్ పిక్చర్స్ లిమిటెడ్ హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్సు లిమిటెడ్, హైదరాబాద్ అస్బెస్టస్ సిమెంట్ ప్రొడక్ట్సు లిమిటెడ్ వంటి సంస్థలలో ప్రభుత్వానికి 51 శాతానికి తగ్గని షేర్లున్నవన్నారు కంపెనీల చట్టంలోని 639 సెక్షన్ ప్రకారం ఈ కంపెనీల వార్షికనివేదికలు, ఆడిట్ రిపోర్టులు కంట్రోలర్, మరియు ఆడిటర్ జనరల్ వ్యాఖ్యలు చేరినసంతనే ఈసభ ముందుంచబడుతాయని ముఖ్యమంత్రి అన్నారు

హిందీవిద్యాశాఖాధికారి

విద్యామంత్రి శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు శ్రీ రామమూర్తి ప్రశ్నకు జవాబిస్తూ మొత్తం రాష్ట్రానికి ఒక హిందీ విద్యాధికారి నియమించబడినట్లు ప్రకటించారు అతడు హిందీ ప్రచారానికి సంబంధించిన వివిధ అధికార, అనధికార హిందీ ప్రచార సంస్థల కార్యకలాపాల్ని సమన్వయపర్చడానికి కృషి చేస్తూ అట్టి సంస్థలకు కేటాయించిన డబ్బు సక్రమంగా వినియోగించబడేటట్లు చూస్తాడు ఇంకా రాష్ట్రంలో హిందీ ప్రచారానికి అవసరమైన అన్ని చర్యల్ని గైకొనగలడు

ఆంధ్రప్రదేశ్‌లో స్కౌట్లు బాలికగైడ్ల ఉద్యమానికి రు 1 78 000 మంజూరైనట్లు మంత్రి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు

తెలంగాణ ఉద్యోగుల బదిలీ

సహకార శాఖలో తెలంగాణ ఉద్యోగుల స్థానే అనుభవంలేని ఆంధ్ర ఉద్యోగులు నియమించబడినారనేతీరణ నిజంకాదని శ్రీ రామమూర్తి ప్రశ్నకు జవాబిస్తూ సహకార శాఖా మంత్రి మెస్టినవాజ్‌జంగ్ అన్నారు హైదరాబాద్ సహకారఎపెక్స్ బ్యాంక్ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ స్టేట్ సహకార సలహాసంఘ సభ్యుడుగా నామినేట్ చేయబడినాడు ఆ సలహాసంఘంలో తెలంగాణలోని యితర ఎపెక్స్ సహకారసంస్థలకు ప్రాతినిధ్యం యిచ్చే ప్రశ్న పరిశీలనలో ఉన్నదన్నారు

కమ్యూనిటీప్రాజెక్టుమంత్రి శ్రీ మందుముల నర్సింగరావు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నకుజవాబిస్తూ హైదరాబాద్ వర్కర్స్ హౌస్ సంస్థ పనివారి పని పరిస్థితుల్ని పరిశీలించే ప్రతిపాదన ప్రభుత్వం ముందు లేదన్నారు డివిజన్లలో అందరు మజ్దూర్‌ల సర్వేను రూపొందించి నిర్వహించబడుతాయని మంత్రి అన్నారు

దేవాదాయ శాఖామంత్రి శ్రీ అనగాని భగవంతరావు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుప్రశ్నకు జవాబిస్తూ విజయవాడలోని సుదర్శన్ కాలనీకి ప్రభుత్వం అప్పుగాని, సహాయంగాని మంజూరి చేయలేదన్నారు

(ఎన్ ఎస్)

(1వ పేజీ తరువాయి)

శ్రీ కె ఓబులరెడ్డి (మాజీ మంత్రి) మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయమంత్రి మాట్లాడుతున్నందుకు అభినందనలర్పిస్తూ మంత్రి అభిప్రాయాలతో ఏకీభవించని వారు ఓటో రాజకీయాలకోసం అలా చేస్తున్నారనడం పాడికాదన్నారు శ్రీ పి సత్యనారాయణరాజు రాష్ట్రంలోని కోస్తా ప్రాంతాల్లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటు కావాలని సూచించారు

(యు పి ఐ)

హైద్రాబాదు పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత

"నవరత్న కల్ప" కనిపెట్టినవారు హైదరాబాదు నందు ప్రతిసెల 10 వ తేదీన సా॥ 4-0 గం॥ నుండి 7-30 వరకు మరియు 27 వ తేదీన ఉ॥ 9-30 గం॥ నుండి 12-30 వరకు & సా॥4-0గం॥ నుండి 7-30 వరకు తాజ్‌మహల్ హోటల్ కింగ్ కోఠిరోడ్ (ఫోన్ 5591) నందు కలిసి సలహా పొందవచ్చును కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు

"నవరత్న కల్ప" వాడండి

రవలు రత్నములు, ముత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము నీలమణి వగైరా నవరత్నములతో తయారు చేయబడినది సుస్థిర ఆరోగ్యమును పొందుటకు, ఇది ఒక్కటే దివ్యౌషధము ఉచిత లిటరేచరుకు వ్రాయండి

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

For Sewing at Home USHA You must Own
SEWING MACHINE
THE JAY ENGINEERING WORKS LTD
CALCUTTA 3



ఉషా కుట్టుమిషనులు

సులభమయిన వాయిదాలపై కొనండి, చాలా అనుకూలమైన షరతులు
వివరములకు సోల్ ఏజంట్లను సంప్రదించండి –
"నథూలాల్ జి"
రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఫోన్ 5415) గన్‌ఫౌండ్రి, హైదరాబాద్ (ఫోన్ 5118)
ఉషాసీవింగ్ కేంద్రములు
(1) సుల్తాన్‌బజార్ గణేశ్ మెడికల్‌హాల్ ఎదుట (2) రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్
ఎంప్రాయిడరీ సీవింగ్
(A A)

అద్భుతమైన 24వ సంయుక్త వారము

చలనచిత్రరంగములో ఎన్నడూ చూడని అత్యుత్తమ గాథ
నేడే చూడండి

ఎ. వి. ఎమ్. వారి
'భాభి' (హింది)

ప్రభాత్ హైదరాబాద్ & అలంకార్ సికింద్రాబాద్
నేడు 2 ఆటలు 6-15, 9-30 గం॥
(Trupix) కర్నాటక విడుదల

నేటిరాత్రి నేటిరాత్రి

మరపురాని మహత్తర చారిత్రాత్మక గాథ
నేడే చూచి ఆనందించండి

వర్మ ఫిలిమ్స్ *భాఘి-సిపాయి*

తా॥ మధుబాల, రంజన్, పూర్ణిమ, ఓంప్రకాష్

ప్యాలెస్ హైద్రాబాద్. & అజంతా సికింద్రాబాద్.
ప్యాలెస్‌లో ప్రతి రోజు సా॥ 3-30 గం॥ మ్యాటని
మరియు పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్. సింధ్ - లాతూర్
త్వరలో శారద- నాందేడ్
ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్

ఇండియాలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికి రష్యాసహాయం

తిరిగి వడ్డీతోసహా చెల్లించబడాలని రాజ్యసభలో మంత్రి స్వర్ణసింగ్ వివరణ

న్యూఢిల్లీ మార్చి 10

భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీకి అయ్యేఖర్చు, యిప్పటికే ఇండియాకు సరఫరా చేయబడినరు 631 కోట్ల విలువైన పరికరాలుగాక రష్యాలో ఇంజనీర్లుసాంకేతిక నిపుణుల శిక్షణకయ్యే ఖర్చును భరించడానికికూడ సోవియట్ ప్రభుత్వం అంగీకరించినదని రాజ్యసభలో ఉక్కు, మైన్సుమంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ శ్రీ మహేశ్వర్ నాయక్ ప్రశ్నకు జవాబిస్తూ నేడు వెల్లడించారు.

ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మరిన్ని సౌలభ్యాల్నిహామీ అవకాశాల్ని చర్చించడానికై ఉక్కుశాఖకార్యదర్శి యిటీవల రష్యా వెళ్ళారని మంత్రి అన్నారు

ఇంతవరకూ భిలాయ్ ఫ్యాక్టరీకి ఎంతమొత్తం వచ్చిందని ప్రశ్నించగా తమకు రష్యా బహుమతులేవీ యివ్వాలని భారతదేశం ఆశించడం లేదనీ మంత్రి అన్నారు రష్యా ఈ ఫ్యాక్టరీకి పరికరాల్ని సమకూర్చుతున్నది వాటికి వడ్డీతోసహా తిరిగి డబ్బుచెల్లించవలసి ఉందని మంత్రి అన్నారు

భిలాయ్ రూర్కెలా దుర్గాపూర్‌ల వెలలోకొల్పనున్న మూడు ఉక్కు ఫ్యాక్టరీల విషయమై వివరాల్ని తెలియజేస్తూ సభలో ఒక ప్రకటన చేయగలనని మంత్రి అన్నారు

ఇండో-సోవియటు ఒప్పందం క్రింద 683 మంది ఇంజనీర్లు సాంకేతిక నిపుణులకు రష్యాలో శిక్షణ యివ్వబడుతుందని మంత్రి అన్నారు

అన్యాయాలను ప్రజలుసహించబోరు

తెలంగాణా మహాసభ సదస్సులో ప్రసంగాలు

హైదరాబాద్, మార్చి 10

తెలంగాణా మహాసభ సదస్సు యొక్క తుది సమావేశంలో ఆంధ్ర మాజీమంత్రి వేములకూర్మయ్య పూర్వ హైదరాబాద్ ప్రభుత్వ మాజీ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మజ్దూర్ సంఘ ప్రధానకార్యదర్శి టి గోవింద సింగ్ బొజ్జం నరసింహులు తదితరులు పాల్గొంటారు

ఆంధ్ర తెలంగాణాల విలీనీకరణ తర్వాత రెండుప్రాంతాల ప్రజలమధ్య మానసికఐక్యతచేకూరలేదని పైపెచ్చు విభేదాలు పెరిగినవని శ్రీ కూర్మయ్య తమప్రసంగంలో అన్నారు ప్రభుత్వం పెద్ద మనుష్యుల ఒప్పందాన్ని అమలు పరచకపోవడం తప్పని పరిస్థితులు చెడిపోవడానికి సంజీవరెడ్డి మంత్రివర్గము కారణమని విమర్శించారు ఉభయ ప్రాంతాల ప్రజలకు పరస్పరం విభేదాలు విద్వేషాలు లేవు ఒండొరుల ఐక్యతకు ప్రస్తుత పరిపాలన అడ్డంకిగా అవరోధకరంగా ఉన్నది ఇప్పటి పరిపాలనలో అవినీతి పక్షపాతం గోచరిస్తున్నవి అని అన్నారు వీరు

డాక్టర్ చెన్నారెడ్డి తమ ప్రసంగములో ఈమహాసభసదస్సు ఏకక్రూరాజకీయ ఆయుధంగా ఉపయోగించుకొనడానికి జరుపడంలేదని పరిస్థితుల చక్కబరచడానికే ఇది జరుపబడినదని చేయబడుచున్న ప్రయత్నం గూడా అదేనని వివరించారు ఆంధ్ర ప్రదేశ్ అస్తిత్వంలోకి వచ్చినది ఉభయ ప్రాంతాల ప్రజల సమస్యలు ఒకేరకమైనవని ఆంధ్ర ప్రజల పట్ల తెలంగాణా వారికి ఎట్టి ద్వేషభావంలేదు అంతమాత్రాన తమకు జరుగుచున్న అన్యాయాలు సహించుతారని అనను తెలంగాణా ప్రయోజనాల పట్ల ఆంధ్ర నాయకులు కనబరుస్తున్న సానుభూతికి సభోద్దేశకు కృతజ్ఞతల తెలిపారు ఈ కన్వెన్షన్ ఎగ్జిక్యూటివు ఉపాధ్యాయులు రిక్షాలాగువారలు మున్నగువారిఇబ్బందుల అధికారుల ముందు ఉంచి వాని పరిష్కారానికి కృషిచేయ నిశ్చయించినది

మంచిర్యాలలో నీటికొరత

మంచిర్యాల, మార్చి 10

మంచిర్యాలలో వేసవికాలములో ప్రతి సంవత్సరము నీటికరువు వచ్చును ఏవో కొన్నిబావులు తప్పచాలమట్టుకు అన్ని ఎండిపోవును పదిగజముల లోతు త్రవ్వినచో బండ తేలును ఇచ్చటికి సమీపములోయున్న వాగుకువెళ్ళి నీళ్ళు తెచ్చుకోవాలన్న అధిక ఎండలలో అదిగూడా ఎండిపోవును కార్మికులు హరిజనులు నివసించే ఇండ్లవద్ద అసలు బావులేలేవు చెఱువుకు పోవడమే వారి గతి ఈవిధముగా వారు బాధపడుచుంటే మునిసిపాలిటి గాని, ప్రభుత్వముగాని ఎట్టి శ్రద్ధ చేయడంలేదు ఎండకాలములో మంచిర్యాల హోటళ్ళలో ఫలహారము చేసిన వారికి తప్ప వేరేవారికి నీరు ఇవ్వరు

పట్టణమునకు సమీపమునగల ఎపిఎల్ వారు గోదావరినుండి పైప్‌లైన్ వేశారు నీటి సరఫరాకు ప్రభుత్వము వారు తగు ఏర్పాటు చేయవలసిన అవసరం కలదు

రిఫ్రిజరేటర్ మరణం

న్యూయార్క్, మార్చి 9

63 సంవత్సరాల ముదుసలి స్త్రీ రిఫ్రిజిరేటర్‌లో ప్రవేశించి ఆత్మహత్యను చేసుకొన్నది

స్వాతంత్ర్యంవల్లపైబడిన బాధ్యతలు

అంతా గుర్తించాలని
డాక్టర్ పట్టాభి

ఖమ్మం మార్చి 10

మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఇక్కడి బిఎన్ ఆర్ కళాశాల వార్షిక దినమునకు అధ్యక్షత వహిస్తూ అధిక త్యాగాలతో సాధింపబడిన స్వాతంత్ర్యపరిపోషణలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతను గమనించాలని కోరారు

తాము అర్థం చేసుకొన్నంత వరకు తెలంగాణా వెనుకబడిన ప్రాంతమని ఇక్కడివ్యవసాయదారులు ఎక్కువగా ఋణాలతో బాధపడుతున్నారని వడ్డీ వ్యాపారస్థులకు ఎక్కువ వడ్డీని చెల్లిస్తున్నారని ప్రభుత్వం వీరికి విముక్తి కల్గించాలని కోరారు తెలంగాణాలో ఎక్కువ భాగం ప్రజ నిరక్షరాస్యులు, ప్రభుత్వం గడచిన పది సంవత్సరాల నుండి అక్షరాస్యతను వ్యాపింపచేయుటకు ప్రయత్నం చేస్తున్నది అయితే ఇది 16 శాతము జనాభాను అక్షరాస్యులు చేయగలిగిందనడం సత్యంకాదని అభిప్రాయపడినారు పట్టాభి విద్యావంతులు ప్రక్కన గల నిరక్షరాస్యులకు అక్షరజ్ఞానం కలిగించడానికి వారి విజ్ఞానాభివృద్ధికి తోడ్పడవలెనని సలహా ఇచ్చారు ప్రాంతీయ భాషలు బాగా నేర్చుకొనాలన్నారు

ఖమ్మంలో కళాశాలఏర్పడినందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు వీరి తర్వాత మరికొందరు ప్రసంగించారు

తెలంగాణామహాసభ

వర్కింగ్ సెక్రెటరీల నియామకం

హైదరాబాద్ మార్చి 10

తెలంగాణా మహాసభ కన్వీనర్ హెచ్ సి హెడా శ్రీ యుతులు జయాచారి, బొజ్జం నరసింహులను మహాసభ వర్కింగ్ సెక్రెటరీలుగానియమించారు

ప్రకటన

మా ప్రఖ్యాతి వహించిన బొంబాయి, పైగా, బౌరంగాబాద్, జాల్నా మోటార్ సర్వీసు మరియు
హైద్రాబాద్, సికింద్రాబాద్, బెజవాడ గుల్బర్గా, విజయనగరములలో
పై పేరుతో నిర్వహించుచున్న బస్సులరవాణాసర్వీసు
1958 మార్చి 7 వ తేదీనుండి
బొంబాయి ఆంధ్రట్రాన్స్‌పోర్టు కంపెనీ పేరుతో నిర్వహించబడునని
మా అభిమానులకు తెలుపుటకు సంతసించుచున్నాము

ఫోన్ 22027
118, భండారీ వీధి
[R, P]
గ్రామ్ 'నిడార్'
(భాల్లా) బొంబాయి-8

8 వ సంయుక్త వారము

సాగర్ హైద్రాబాద్ & ప్యారడైజ్ సికింద్రాబాద్
మార్కండేయ వరంగల్
(Cima) ఛమ్రియా విడుదల

నాణ్యమైన 4 వ సంయుక్త వారము
ఉత్తమపౌరాణిక చిత్రము
నంది పిక్చర్స్ వారు సమర్పించు
* శ్రీకృష్ణగారడి *
(అనుభీమార్జున గర్వభంగము)
(తెలుగు)
తా॥ * జగ్గయ్య, * అమర్‌నాథ్, * ఏ వి సుబ్బారావు
* శివరావు, * మిక్కిలినేని, * సూర్యకళ, * కనకం,
* రేవతి, * చంద్రశేఖర్, * జయలక్ష్మి
కమల్ హైద్రాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్.
లక్ష్మి వరంగల్ ప్రభాత్ నిజామాబాద్.
(Trupix) ప్రభాత్ పిక్చర్స్ విడుదల

పసందయిన 10 వ వారము
ఫిలిమ్‌స్థాన్ వారి
'తుమ్‌సా నహీ దేఖ'
దిల్‌షాద్ హైద్రాబాద్ & లిబర్టి హైద్రాబాద్.
నేడు 2 ఆటలు 6-30, 8-30 గం॥
మరియు మెజిస్టిక్- జాల్నా న్యూమదన్- గుల్బర్గా.
స్టేట్- బౌరంగాబాద్ వాలీబ్- నాందేడ్
ఫిలిమ్‌స్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల
Cima

మార్చి 13 గురువారము నుండి గొప్ప విడుదల.
ఎన్నో ఉత్తమచిత్రముల ఎన్ సి ఫిలిమ్స్ వారు అందించిన
మరియొక చిత్రమును సమర్పించుచున్నారు.

మిస్- బొంబాయి
తా॥ నళినీజైవంత్, అజిత్, విజయలక్ష్మి
దర్శకత్వం కేదార్‌కపూర్
సంగీతం హన్‌సరాజ్‌బెహల్.
ఒకే పర్యాయము
అశోక్- హైద్రాబాద్. & మనోహర్- సికింద్రాబాద్
(Trupix) విజయ విడుదల

Edited PrintedPudlished by N NarothamReddy
M A forthe Golkonda Publications Ltd at the
Golkonda Press Hyderabad (A P.)